# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 117 సంపాదకులు : సిరిశాల సురేష్ కుమార్ పేజిలు : 8, వెల రూ. 5, సోమవారం - 05 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## శ్రీశైలంకి పరుగులు తీశారు.



కృష్ణమ్మ పరవళ్లు చూసే తొందరలో వాహనాలు ఎక్కడ పడితే అక్కడే ఆపేస్తున్నారు సందర్శకులు. నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యాం వద్ద ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితి ఇది. మిగతా..2లో

## గవర్నర్ వ్యవస్థపై సుప్రీంకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు..



ఢిల్లీ: భారతదేశంలో గవర్నర్ల వ్యవస్థపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్లు చేయాల్సిన పనులు కాకుండా చేయకూడని పనులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. క్రియాశీల పాత్ర పోషించాల్సి వచ్చినప్పుడు నిష్క్రియంగా ఉంటారని అన్నారు. సుప్రీంకోర్టులో గవర్నర్ల అంశంపై ప్రస్తుతం

## తిరుమలలో వయోవృద్ధుల దర్శనం పై పుకార్లను నమ్మవద్దు : టీటీడీ



తిరుమల : తిరుమలలో వయోవృద్ధుల దర్శనానికి సంబంధించి సోషల్ మీడియాలో కొంతకాలంగా చక్కర్లు కొడుతున్న తప్పుదోవ పట్టించే వార్తలు అవాస్తవమని టీటీడీ పేర్కొంది. ప్రతిరోజు వెయ్యి మంది వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం టీటీడీ ప్రతి నెల 23 మధ్యాహ్నం 3 గంటలకు మూడు

# భోజనం సరిగా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు ..?

## సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం

- ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.
- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని కారం మెతుకులతో పెట్టడం అమానుషమని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.
- ప్రభుత్వం భావిభారత పౌరుల పట్ల ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం.
- ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలి” అని హరీష్‌రావు కోరారు.



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం సరిగా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యతమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడంలో ఘోరంగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని కారం మెతుకులతో పెట్టడం అమానుషమని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

# నరసాపురం టౌన్ ప్లానింగ్ లో భారీ అవినీతి...

- చిన మామిడిపల్లిలో అనధికారిక లేఓట్ లో ఇంటి నిర్మాణానికి అనుమతి...
- నర్సాపురం మున్సిపాలిటీ
- పట్టణంలో అనధికారిక అక్రమ కట్టడం..
- భీమవరంలో ఒక జ్యువెలరీ షాప్ కు సంబంధించిన అక్రమ కట్టడం
- ముడుపులిస్తే చాలు.. అక్రమ కట్టడాలకు అనుమతి..
- ప్రజాధనాన్ని దోచుకుంటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- పట్టణంలో 183 మందికి నోటీసులు జారీ చేసిన టౌన్ ప్లానింగ్....
- 98 మందిపై కోర్టులో కేసులు ఫైల్....



వివరాలు 2లో..

నర్సాపురం పశ్చిమగోదావరి జిల్లాలోని ఏ పట్టణంలో లేని విధంగా ఒక్క నరసాపురం పట్టణంలోనే టౌన్ ప్లానింగ్ భారీ అవినీతికి పాల్పడిందని స్పష్టమైంది. పట్టణంలో 183 అనధికారిక కట్టడాలను టౌన్ ప్లానింగ్ ఇప్పటికి గుర్తించిందంటే ఏ విధంగా అక్రమ కట్టడాలు పట్టణంలో వెలిశాయో, ఇందుకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎంతెంత ముడుపులు అందాయో అనే దానిపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే గత వైసీపీ ప్రభుత్వంలో పట్టణంలో పెద్ద ఎత్తున



అక్రమ కట్టడాలు వెలిశాయి. అయితే అక్రమ కట్టడాల వెనుక ఓ ప్రజా ప్రతినిధి చక్రం తిప్పడంతో అక్రమ కట్టడాల ద్వారా వచ్చే ముడుపులు అటు ఆ ప్రజాప్రతినిధికి, ఇటు టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రెండు నెలల కిందట వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు మరో అడుగు ముందుకేసి పట్టణంలో ముందుగా 183 అక్రమ కట్టడాలను గుర్తించి వాటికి నోటీసులు జారీ చేశారు.

# సీనియర్లు దూరంగా.. జూనియర్లు పక్కచూపులు...

- కొందరు నేతలు తమ వ్యక్తిగత పనులు, వ్యాపార పనుల్లో బిజీగా ఉంటే మరికొందరు నేతలు ఇంట్లోనే ఉంటూ సైలెంట్ అయిపోయారట.
- ఓ వైపు సీనియర్లంతా తమ పనుల్లో బిజీగా ఉండటంతో కింది క్యాడర్‌ను ఎవరూ పట్టించుకోవడంలేదట.
- మంత్రులుగా పనిచేసినవారు సైతం ఎందరో ఓడిపోవడంతో వారి జాడ పార్టీలో కనిపించడంలేదట.
- స్థానిక నాయకులు, కార్యకర్తలకు మాత్రం అసలు అందుబాటులో ఉండటం లేదనే చర్చ జరుగుతుంది.



ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీలో సీనియర్లు కనిపించడం లేదట. అధికారంలో ఉన్నప్పుడు రోజూ మీడియా ముందు కనిపించే నేతలు.. గత రెండు నెలలుగా ఏమైందో ఏమో గాని ప్రజల్లో కనిపించడంలేదనే టాక్ వినిపిస్తోంది. కొందరు నేతలు తమ వ్యక్తిగత పనులు, వ్యాపార పనుల్లో బిజీగా ఉంటే మరికొందరు నేతలు ఇంట్లోనే ఉంటూ సైలెంట్ అయిపోయారట. ఇంకొందరైతే ఎక్కడ ఉన్నారో కూడా కనీసం తమ అనుచరులకు చెప్పడంలేదట. దీంతో తమను పట్టించుకునే నాథుడు లేక ద్వితీయశ్రేణి నాయకులు అధికారపార్టీ వైపు చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో కొందరు స్థానిక నేతలు వైసీపీని వీడి టీడీపీ, జనసేనలో చేరుతున్నారు. ఓ వైపు సీనియర్లంతా తమ పనుల్లో బిజీగా ఉండటంతో కింది క్యాడర్‌ను ఎవరూ పట్టించుకోవడంలేదట. ఇక అధికారపార్టీలో ఉంటే తమకు రానున్న ఐదేళ్లూ పెద్దగా ఎలాంటి ఇబ్బందులు ఉండవనే ఉద్దేశంతో స్థానిక నేతలు కూటమి వైపు చూస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా చంద్రబాబు నిలబెడతారు మాజీలు మాయం..!**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘోర పరాజయంతో వైసీపీలో సీనియర్ నేతలంతా ప్రస్తుతం మాజీలయ్యారు. మంత్రులుగా పనిచేసినవారు సైతం ఎందరో ఓడిపోవడంతో వారి జాడ పార్టీలో కనిపించడంలేదట. ఓవైపు అధినేత మాత్రం పార్టీ శ్రేణులకు అండగా ఉండాలని, స్థానిక క్యాడర్‌ను పట్టించుకోవాలని చెబుతున్నా మాజీలు మాత్రం పెద్దగా స్పందిచడం లేదట. స్థానిక నాయకులు, కార్యకర్తలకు మాత్రం అసలు అందుబాటులో ఉండటం లేదనే చర్చ జరుగుతుంది.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో అంచనా వేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

- ఈ ఏడాది మే నెలలోనే లోక్‌సభ ఎన్నికలు-2024 జరిగాయి.
- ఎన్డీయే కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది.
- 2029లో కూడా ఎన్డీయే అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని అవుతారని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు



న్యూఢిల్లీ: ఈ ఏడాది మే నెలలోనే లోక్‌సభ ఎన్నికలు-2024 జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. విపక్షాలు గతంతో పోల్చితే పుంజుకున్నప్పటికీ ప్రతిపక్ష పాత్రకే పరిమితమవ్వాల్సి వచ్చింది. ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలల పూర్తికావొస్తోంది. అయితే 2029లో జరగబోయే 2029 లోక్‌సభ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోదీ దేశానికి నాలుగోసారి దేశ ప్రధాని అవుతారని, ఇక విపక్ష ఇండియా కూటమి ప్రతిపక్షంలోనే కూర్చుంటుందని జోస్యం చెప్పారు. చండీగఢ్‌లో నీటి సరఫరా ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. ప్రతిపక్ష పార్టీలు ఏం చెప్పాదలు చుకున్నా ఆందోళన చెందవద్దంటా

# బ్రిటన్‌లో హింసాత్మకంగా మారిన నిరసనలు, 90 మంది అరెస్ట్



లూటీకి గురైన చెప్పుల దుకాణం బయట కాలుతున్న వస్తువులు బ్రిటన్‌లోని పట్టణ ప్రాంతాలు, నగరాల్లో ఫార్ - రైట్ గ్రూపులు శనివారం నిర్వహించిన నిరసన ప్రదర్శనలు అల్లర్లకు దారితీశాయి. దీంతో పోలీసులు సుమారు 90 మందిని అరెస్ట్ చేశారు. హల్, లివర్‌పూల్, బ్రిస్టల్, మాంచెస్టర్, స్టోక్-ఆన్-ట్రెంట్, బ్లాక్‌పూల్, బెల్‌ఫాస్ట్ వంటి నగరాల్లో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయి. మిస్సైల్స్‌ను విసరడం, దుకాణాలను లూటీ చేయడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో పోలీసులపైనా దాడులు జరిగాయి. మిగిలిన చోట్ల చిన్నచిన్న ప్రదర్శనలు మినహా పరిస్థితి అదుపులోనే ఉంది. “ద్వేషాన్ని చిమ్మేందుకు” యత్నిస్తున్న తీవ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఫుల్ సపోర్ట్ ఇస్తామని ప్రధాన మంత్రి సర్ కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. మెర్సీసైడ్‌లోని సౌత్‌పోర్ట్‌లో సోమవారం జరిగిన టేలర్ స్విఫ్ట్ థీమ్‌డ్ డ్యాన్స్ పార్టీలో ముగ్గురు యువతుల హత్య తర్వాత యూకే నగరాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి నిరసనకారులు లివర్‌పూల్‌లో పోలీసుల పైకి రాళ్లు, సీసాలు విసిరేశారు. కుర్చీ విసరడంతో ఒక అధికారి తలకు తగిలింది. మరొకరు ఆయన బైక్‌ను తన్నుతూ కిందపడేశారు. ఇస్లామోఫోబిక్ నినాదాలు చేస్తున్న సుమారు వెయ్యి మంది వలస వ్యతిరేక నిరసన కారులతో వారికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నవారు తలపడ్డారు. వందల మంది ఫాసిస్ట్ వ్యతిరేక నిరసనకారులు మధ్యాహ్న భోజన సమయంలో లివర్‌పూల్‌లోని లైమ్ స్ట్రీట్ స్టేషన్ దగ్గర గుమిగూడారు. అందరికీ సహనం, ఐక్యత అవసరమని వారు పిలుపునిచ్చారు. “శరణార్థులకు స్వాగతం, కానీ నాజీ సంతతి.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలి” అంటూ నినదించారు. రెండు వర్గాలు ఒకరితో ఒకరు తలపడకుండా వారిని వేరు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పకుండా అదనపు బలగాలను రప్పించారు. ఆదివారం తెల్లవారుజాము వరకు ఈ ఆందోళనలు కొనసాగాయి, పోలీసు అధికారులపైకి కొందరు నిరసనకారులు మిగతా..2లో

## ఆ సత్తా చంద్రబాబు ఒక్కడికే ఉంది.. టీజీ వెంకటేశ్



రాయలసీమనే కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే సత్తా చంద్రబాబుకే ఉందని మాజీ మంత్రి టీజీ వెంకటేశ్

విభజన హామీలు వచ్చే వాటిపై కామెంట్స్ చేస్తే మనకే నష్టమని వ్యాఖ్యానించారు.

విభజన హామీల్లో వచ్చిందే తీసుకోవాలని.. లేని దానికోసం పాకులాడ కూడదని మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత టీజీ వెంకటేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విభజన హామీలు వచ్చే వాటిపై కామెంట్స్ చేస్తే మనకే నష్టమని వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

# ఏపీని అన్ని రంగాల్లో అగ్రగామిగా చంద్రబాబు నిలబెడతారు

- ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, తెలుగుదేశం కూటమికి ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చారని గుర్తుచేశారు.
- అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నారని బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.



చిత్తూరు: ఆంధ్రప్రదేశ్‌ను అన్నిరంగాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నారని బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఈ సందర్భంగా చంద్ర బాబుపై ప్రశంసలు కురిపించారు. ఆదివారం నాడు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చారు. ఇద్దరు నేతలు కలిసి పలు విషయాలపై చర్చించారు. ఎన్డీఏ నేతలతో భేటీ అయ్యారు. కిరణ్ కుమార్ రెడ్డికి అమర్నాథ రెడ్డి తేనేటి విందు ఇచ్చారు. అనంతరం కిరణ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. “అమర్నాథ్ రెడ్డి కుటుంబానికి, మాకు ఎంతో అన్యోన్యమైన సంబంధం ఉంది.. అదే సంప్రదాయన్ని ఇప్పుడు మేము కొనసాగిస్తున్నాం” అని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, తెలుగుదేశం కూటమికి ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చారని గుర్తుచేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. మిగతా..2లో

# శ్రీశైలంకి పరుగులు తీశారు.

(మొదటి పేజీ తరువాయి..)

నంద్యాల జిల్లా : ప్రకృతి అందాలు వర్ణించాలంటే అంత సులువేం కాదు. వాటిని చూసి అనుభవం పొందాల్సిందే అంటారు ప్రకృతి ప్రేమికులు. మనసును కట్టి పడేసి, మనో ఉల్లాసం కలిగించే ప్రకృతి దృశ్యాలు చూస్తే అన్ని మరిచి పోతాం. ఇదే ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ట్రాఫిక్ సమస్య తెచ్చి పెడుతోంది. కృష్ణమ్మ పరవళ్లు చూసేందుకు వచ్చే సందర్శకులు తమ వాహనాలు ఎక్కడ పడితే అక్కడే నిలుపుతూ మల్లన్న భక్తులకు నరకం చూపుతున్నారు. ఆ దృశ్యం అత్యంత అద్భుతం. ఆ అనుభవం ఓ పూర్వం. ప్రకృతి సోయగాలు ఓ వైపు, నురగులతో పరుగులు పెడుతున్న కృష్ణమ్మ మరో వైపు... ఈ అనిర్వచనీయమైన ఘట్టం కళ్లారా చూసేందుకు సందర్శకులు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఎటు చూసినా జనాలే... కేరింతలే... ఇంత వరకు బాగానే వుంది. కృష్ణమ్మ పరవళ్లు చూసే తొందరలో వాహనాలు ఎక్కడ పడితే అక్కడే ఆపేస్తున్నారు సందర్శకులు. ఇదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారిపోయింది. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ పోలీసులకు సవాల్‌గా మారింది. కిలోమీటర్ల మేర నిలిచి పోయిన వాహనాలను తరలించటానికి పోలీసులు నానా తంటాలు పడవలిసి వస్తోంది. నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యాం వద్ద ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితి ఇది. అసలే వారాంతపు సెలవులు. ఇంకేముంది... చిన్నారులతో కలిసి పెద్దలు శ్రీశైలంకి పరుగులు తీశారు. శనివారం, ఆదివారం రద్దీతో జాతరగా మారింది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడటం, వరద పెరగటంతో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. శ్రీశైలం జలాశయం నీటి మట్టాలు గరిష్ఠ స్థాయికి చేరటంతో డ్యాంకి చెందిన 10 గేట్లు, 20 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు. గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ ఒక్కసారిగా నూరుగులు కక్కుతూ దిగువకు దూకుతోంది. ఈ అపురూపమైన దృశ్యం చూపరులను కట్టి పడేస్తోంది. కృష్ణమ్మ పరవళ్లు చూసేందుకు వాహనాల్లో వస్తున్న సందర్శకులు వాటిని రోడ్డుకు ఇరువైపులా నిలిపివేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బంది మొదలయ్యాయి. శ్రీశైలం, సున్నిపెంట మార్గంలో ప్రయాణం కష్టంగా మారింది. సందర్శకుల వాహనాలతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచి పోతోంది. శ్రీశైలం తరలి వస్తున్న భక్తులు స్వామి, అమ్మవారి దర్శనం చేసుకోవటం, ప్రాజెక్టు నుంచి కిందకు దూకుతున్న నీటి అందాలు చూడటం పరిపాటి. పర్వదినాలు, పండుగలు, వారాంతపు సెలవుల సమయంలో రద్దీ అధికంగా ఉంటుంది. ఇప్పుడు అది రెట్టింపు అయింది. దీంతో ట్రాఫిక్ నియంత్రణ సున్నిపెంట పోలీసులకు అగ్నిపరీక్ష అవుతోంది. వాహనాలు రోడ్డుపై నిలుపవద్దని పదే పదే పోలీసులు మైకులతో హెచ్చరించినా... ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది అక్కడ ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. శ్రీశైలం మొత్తం ఘాట్ రోడ్డు. ఈ రోడ్డుపై వాహనాలు నడపటం కొంత కష్టం. అనుభవం ఉన్న డ్రైవర్లు అయితే కొంత ఇబ్బంది లేకుండా వాహనాలు ముందుకు సాగుతాయి. లేకుంటే సమస్య తప్పదు... శ్రీశైలం డ్యాం అందాలు చూసేందుకు వచ్చే వాహనాలు ఘాట్ రోడ్డు ఎక్కేసరికి కొన్ని రిపేర్‌కి వస్తున్నాయి. దీంతో రోడ్డు మధ్యలో అవి నిలిచిపోతున్నాయి. వాటిని తరలించటానికి మరో వాహనం రావాల్సిందే. ఇది ట్రాఫిక్ సమస్యలను మరింతగా పెంచుతోంది. ఫలితంగా శ్రీశైలం వచ్చే భక్తులు ఘాట్ రోడ్డుపై గంటల తరబడి నిరీక్షణ చేయవలసి వస్తుంది. కృష్ణమ్మ పరవళ్లు చూసేందుకు వచ్చే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. కానీ వాటిని పట్టించుకునే వాహనదారులు లేకుండా పోతున్నారు. దీంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు అవస్థలు పడుతున్నారు.

# నరసాపురం టౌన్ ప్లానింగ్ లో భారీ అవినీతి...

(మొదటి పేజీ తరువాయి..)

వీరిలోనే 98 మంది అక్రమ కట్టడాలకు సంబంధించి కోర్టులో ఫైల్ చేశారు. కాగా ఆ ప్రజాప్రతినిధి కి ముట్టిన ముడుపులలో టౌన్ ప్లానింగ్ అధికారులకు వాటా రాని కారణంగానే ఇంతమందికి ఒకేసారి నోటీసులు జారీ చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఒక్క నరసాపురం లాంటి చిన్న పట్టణంలోనే 183 అక్రమ కట్టడాలు వెలిసాయి అంటే అసలు నరసాపురం మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు పనిచేస్తున్నారా లేక ముడుపులు తీసుకుంటున్నారా అనే దానిపై ఉన్నతాధికారులు విచారణ చేయాల్సి ఉంది. మరో ప్రక్క టౌన్ ప్లానింగ్ అంటే కాసులు కురిపించే శాఖగా టౌన్ ప్లానింగ్ అధికారులకు మారిందనే విమర్శలు కూడా వెలువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే ప్రజలు ఇంటి నిర్మాణ నిమిత్తం ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వెంటనే టౌన్ ప్లానింగ్ సంబంధించిన సిబ్బంది రంగంలోకి దిగడం, అక్కడనుండి ముడుపులు తీసుకోవడం ఈ మున్సిపాలిటీలో పరిపాటిగా మారింది. ఒకవేళ ఎవరైనా ముడుపులు ఇవ్వకపోతే సదరు ఇంటి నిర్మాణానికి సంబంధించి అనేక ఆంక్షలను విధించి మరీ డబ్బులు లాగుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది.





## అనధికార లేఔట్ లో ఇంటి నిర్మాణానికి అనుమతి..

నరసాపురం ఆగస్టు 4 జనం రిపోర్టర్ :నర్సాపురం పట్టణంలోని చిన మామిడిపల్లిలో సర్వే నెంబర్ 251 పార్ట్ అనధికారిక లేఔట్ ఉంది. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఈ లేఅవుట్ ను క్రమబద్ధీకరణ చేసిన తర్వాతనే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాల్సి ఉంది. కాని ఇక్కడ చూస్తే ఈ నాన్ లేఔట్ లో కేవలం 47 వేల 236 రూపాయల ను ప్రభుత్వానికి కట్టించి ఇంటి నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి ఇవ్వడం జరిగింది. దీని కారణంగా ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయం నష్టం రాగా, టౌన్ ప్లానింగ్ అధికారుల జేబులు మాత్రం నిండుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఆర్డి లు వెంటనే స్పందించాలని, అవినీతి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## భీమవరంలో

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో కూడా అనధికారిక కట్టడాలు భారీ ఎత్తున గత ప్రభుత్వంలో వెలిశాయని సాక్షాత్తు కూటమి ప్రజాప్రతినిధులే ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా భీమవరం మున్సిపాలిటీకి అతి దగ్గరగానే ఒక జువెలరీ షాపుకు సంబంధించి పెద్ద కట్టడం ఈమధ్య వెలిసింది. ఈ కట్టడం టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి వదిలేసారనే ప్రచారం కూడా పెద్ద ఎత్తున జరుగుతుంది. దీని వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కూడా జిల్లా కలెక్టర్, మున్సిపల్ అర్ డి, స్థానిక శాసనసభ్యులు స్పందించి ఈ కట్టడంపై విచారణ చేయించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బ్రిటన్‌లో హింసాత్మకంగా మారిన నిరసనలు, 90 మంది అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

నగరంలోని వాల్టన్ ప్రాంతంలో ఒక లైబ్రరీకి నిప్పు పెట్టారు. ఆ మంటలను ఆర్పకుండా అగ్నిమాపక సిబ్బందిని అడ్డుకునేందుకు అల్లరిమూకలు ప్రయత్నించాయని మెర్సీసైడ్ పోలీసులు తెలిపారు.

దుకాణాలు కాలిపోయాయని వారు చెప్పారు.

''శాంతిభద్రతలకు తీవ్రవిఘాతం''గా దీనిని వారు అభివర్ణించారు. ఈ హింసలో చాలామంది అధికారులు గాయపడ్డారని, వారిలో ఇద్దరిని ఆస్పత్రికి తరలించినట్లు బలగాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో 23 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ''మెర్సీసైడ్‌లో అశాంతి, హింస, విధ్వంసానికి చోటు లేదు'' అని అసిస్టెంట్ చీఫ్ కానిస్టేబుల్ జెన్నీ సిమ్స్ అన్నారు. అంతకుముందు శనివారం జరిగిన మంత్రుల సమావేశంలో సర్ కీర్ స్టార్మర్ ప్రతినిధి మాట్లాడుతూ, ''భావప్రకటన స్వేచ్ఛ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం రెండూ వేర్వేరు విషయాలు'' అని ప్రధాన మంత్రి చెప్పారని అన్నారు. ''ఇక్కడ ఎలాంటి హింసకూ తావులేదని, నగర వీధులు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం పోలీసులకు పూర్తి మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు'' అని ఆయన తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించిన వారు ఎవరైనా జైలు శిక్ష, ప్రయాణాలపై నిషేధంతో పాటు ఇతర శిక్షలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని శనివారం హోం మంత్రి కూడా హెచ్చరించారు. అందుకు అవసరమైనన్ని జైళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ''నేరపూరిత హింస, అశాంతికి బ్రిటన్ వీధుల్లో చోటులేదు'' అని హోం మంత్రి ఇవెట్ కూపర్ అన్నారు. బ్రిస్టల్‌లో నిరసనకారులు, వారికి వ్యతిరేక ఆందోళనకారుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. వారిలో ఒక సమూహం 'రూల్ బ్రిటానియా', ''ఇంగ్లండ్, 'టిల్ ఐ డై'', ''వుయ్ వాంట్ అవర్ కంట్రీ బ్యాక్'' అంటూ పాడడం వినిపించింది. యాంటీ రేసిజం గ్రూప్‌పై బీర్ డబ్బాలు విసిరేశారు, వారి ప్రత్యర్థి నిరసనకారులపై అధికారులు లాఠీచార్జి చేశారు. నగరంలో 14 మందిని అరెస్టు చేసినట్లు ఎవాన్ అండ్ సోమర్‌సెట్ పోలీసులు చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని అరెస్టులు ఉంటాయని చీఫ్ ఇన్‌స్పెక్టర్ విక్స్ హేవార్డ్ మెలెన్ భావిస్తున్నారు. మాంచెస్టర్‌లో పోలీసులతో ఘర్షణలు జరిగాయి, అక్కడ ఇద్దరిని అరెస్టు చేశారు. బెల్‌ఫాస్ట్‌లో కేఫ్‌లోని కిటికీలను పగలగొట్టారని భావిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. హల్‌లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే ఒక హోటల్ కిటికీ పగలగొట్టడంతో పాటు పోలీసులపై గుడ్లు, సీసాలు విసిరేశారు. బ్రిటిష్ చెస్ చాంపియన్‌షిప్ జరుగుతుండడంతో సిటీ హాల్‌ను లాక్‌డౌన్‌లో ఉంచారు. సిటీ సెంటర్‌లో దుకాణాలను లూటీ చేయడంతో పాటు కొన్ని వస్తువులను తగలబెట్టారని, ఆ ప్రాంతంలో అశాంతికి కారణమైన 20 మందిని అరెస్టు చేసినట్లు హంబర్‌సైడ్ పోలీసులు తెలిపారు. ముగ్గురు పోలీసు అధికారులకు గాయాలయ్యాయని వారు చెప్పారు. స్టోక్-ఆన్-ట్రెంట్‌లో అధికారులపై కొందరు రాళ్లు విసిరారు. ఇద్దరిని కత్తితో పొడిచినట్లు ఆన్‌లైన్‌లో ప్రచారం జరుగుతోందని, నిజానికి ఒక వస్తువుతో వారిని కొట్టారని, వారికి పెద్ద గాయాలేమీ కాలేదని స్టాఫోర్డ్‌షైర్ పోలీసులు చెప్పారు. ఇప్పటివరకూ 10 మందిని అరెస్టు చేశామని, ముగ్గురు అధికారులకు స్వల్ప గాయాలయ్యాయని పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు, లీసెస్టర్ సిటీ సెంటర్‌లో ఇద్దరిని లీసెస్టర్‌షైర్ పోలీసులు అరెస్టు చేశారు. అలాగే, సిటీ సెంటర్ వైపు వెళ్లే హెడ్రో వద్ద పెద్దగా ఇబ్బంది లేకుండానే భారీ నిరసన కొనసాగింది, అక్కడ వెస్ట్ యార్క్‌షైర్ పోలీసులు ఒకరిని అరెస్టు చేశారు.

# భోజనం సరిగా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు ..?

(మొదటి పేజీ తరువాయి..)

## ఇంత బాధ్యతారాహిత్యామా..?

"నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకొన్నారు. ప్రభుత్వం భావిభారత పౌరుల పట్ల ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం అందించే సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అటకెక్కించిన ప్రభుత్వం, ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్రంగా విఫలమైంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామగ్రి బిల్లులు, కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి, మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను, కార్మికుల జీతాలను చెల్లించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలి" అని హరీష్‌రావు కోరారు.

## జాబ్ క్యాలెండర్ చూసి నవ్వుతున్నారు: రాకేశ్‌రెడ్డి

మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు లేవని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో రాకేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఉద్యోగాల క్యాలెండర్ కాదు...ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ చూసి స్కూల్ పిల్లలు నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు.

## ప్రజాపాలన అంటే ఇదేనా..?

ప్రజలను అవసరానికి వాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన పార్టీ లేదని విమర్శించారు. ప్రజలను ముంచడంలోను కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని చెప్పారు. యువతను ఎన్నికల సమయంలో ఊరు, వాడ తిప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. ఇప్పుడు యువతను కేసులు పెట్టి పోలీసు స్టేషన్ల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీవో46 భాదితులు ప్రజా భవన్‌కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని.. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు.

## యువతను మోసం చేశారు: కేటీఆర్

మరోవైపు.. పోరాటాలు తమకు కొత్తేం కాదని.. కాంగ్రెస్ నేతలు బూతులు తిట్టినా, అవమానించినా ప్రజా సమస్యలపై సర్కారును నిలదీస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 'పోరాటం మాకు కొత్త కాదు. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి రాహుల్ గాంధీ తెలంగాణ యువతను మోసం చేస్తున్న విధానంపై అవసరమైతే ఢిల్లీకి వచ్చి మిమ్మల్ని ఎండగడతాం. వదిలిపెట్టం.. మీరు బూతులు తిట్టినా, అవమానించినా ప్రశ్నిస్తూనే ఉంటాం. నిలదీస్తూనే ఉంటాం' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు. తన అరెస్టుకు సంబంధించిన ఫొటోను షేర్ చేశారు. 'ప్రభుత్వం ఏర్పడి 8 నెలలైనా ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగాలు సున్నా. జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. మరోసారి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు వచ్చి యువతను కలిసి మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో చెప్పండి' అంటూ మరో పోస్టులో రాహుల్ గాంధీని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ అశోక్‌నగర్‌కు వచ్చి యువతతో మాట్లాడిన వీడియోను షేర్ చేశారు.

# గవర్నర్ వ్యవస్థపై సుప్రీంకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు..

(మొదటి పేజీ తరువాయి..)



నడుస్తున్న కేసులు విచారకరం అని పేర్కొన్నారామె. తాజాగా బెంగళూరులో జరిగిన సదస్సులో పాల్గొన్న జస్టిస్ నాగరత్న కీలక అంశాలపై ప్రసంగించారు. గవర్నర్ల తటస్థత గురించి రాజ్యాంగ సభ చర్చలలో జి దుర్గాబాయి చేసిన వ్యాఖ్యలను ఉటంకించిన జస్టిస్ నాగరత్న.. 'గవర్నర్‌ను పార్టీ రాజకీయాలకు అతీతంగా, వర్గాలకు అతీతంగా ఉంచడమే పాలకవర్గం బాధ్యత. పార్టీ వ్యవహారాలకు లోబడి గవర్నర్ వ్యవస్థ ఉండకూడదు' అని అన్నారు. గవర్నర్ల తీరుపై జస్టిస్ నాగరత్న ఆందోళన వ్యక్తం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది మార్చిలో నల్సార్ యూనివర్సిటీలో చేసిన ఉపన్యాసంలోనూ ఆమె ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'ఒక రాష్ట్రానికి సంబంధించి బిల్లులను ఆమోదించడంలో లేదా వాటిపై అభిప్రాయాన్ని తెలియజేయడంలో గవర్నర్లు ఆలస్యం వహిస్తున్నారని, నిర్లక్ష్యం వహిస్తున్నారనే వ్యాజ్యాలు కోర్టుల్లో అధికమవుతున్నాయి. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్.. ఆ రాజ్యాంగానికి అనుగుణంగా తమ విధులను నిర్వర్తించాలి. తద్వారా న్యాయస్థానాల్లో ఇలాంటి వ్యాజ్యాలు తగ్గుతాయి. రాజ్యాంగం ప్రకారం వారి విధులను వారు నిర్వర్తించాలని చెప్పే సమయం ఆసన్నమైంది' అని జస్టిస్ నాగరత్న అన్నారు. పలు రాష్ట్రాల శాసన సభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలిపేందుకు నిరాకరించడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో జస్టిస్ నాగరత్న చేసిన వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఇటీవల కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తమ గవర్నర్‌లు చాలా నెలలుగా బిల్లులకు ఆమోదం తెలుపడం లేదని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిని స్వీకరించిన ధర్మాసనం.. నోటీసులు జారీ చేసింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు సంబంధించిన మరో పిటిషన్‌లో.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 ప్రకారం గవర్నర్‌కు మినహాయింపు పరిధిని పరిశీలించడానికి కూడా సుప్రీంకోర్టు అంగీకరించింది. తెలంగాణ, పంజాబ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల గవర్నర్లు బిల్లులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని గతంలో సుప్రీంకోర్టు విమర్శించింది. ముఖ్యమంత్రి సిఫార్సు చేసినా మంత్రి పదవి ఇవ్వడానికి నిరాకరించినందుకు తమిళనాడు గవర్నర్‌పై కూడా సుప్రీంకోర్టు ఫైర్ అయింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో అంచనా వేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి..)

బహిరంగ సమావేశానికి హాజరైన కార్యకర్తలకు ఆయన భరోసా ఇచ్చారు. 2029లో కూడా ఎన్డీయే అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని అవుతారని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాల సీట్లు పెరగడంపై మాట్లాడుతూ.. 'కొంత విజయంతో' ఎన్నికల్లో గెలిచినట్లు భావిస్తున్నారని, కాంగ్రెస్ కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకుందని ఆయన ప్రస్తావించారు. గత మూడు ఎన్నికల్లోనూ బీజేపీనే అత్యధిక సీట్లు దక్కించుకుందని పేర్కొన్నారు. "కొంత విజయంతో మేము ఎన్నికల్లో విజయం సాధించేశామని వారు (ప్రతిపక్షాలు) భావిస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చాయని వారికి తెలియదు" అని అమిత్ షా విమర్శించారు. అనిశ్చితిని సృష్టించాలని భావిస్తున్న వ్యక్తులు ప్రభుత్వం నడవదంటూ పదే పదే వ్యాఖ్యానిస్తున్నారని విమర్శంచారు.

## ప్రతిపక్షాలకు అమిత్ షా సూచన ఇదే..

ప్రతిపక్షంలో ఉండి సమర్థవంతంగా పని చేయడం నేర్చుకోండంటూ విపక్షాల ఇండియా కూటమికి అమిత్ షా సలహా ఇచ్చారు. తమ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని పూర్తి చేసుకుంటుందని, తదుపరి అధికారం కూడా తమదేనని ప్రతిపక్ష మిత్రులకు చెప్పాలనుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడానికి సిద్ధంగా ఉండాలని, ప్రతిపక్షంలో సమర్థవంతంగా పనిచేయడం నేర్చుకోండంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాగా లోక్‌సభ ఎన్నికలు -2024లో బీజేపీ 240 సీట్లు గెలుచుకుంది. 2019లో ఒంటరిగా 303 సీట్లు సాధించిన ఆ పార్టీ ఈసారి గణనీయ సంఖ్యలో స్థానాలను కోల్పోయింది. దీంతో ప్రస్తుత ప్రభుత్వం ప్రధానంగా జేడీయూ, టీడీపీ మిత్రపక్షాలపై ఆధారపడింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అంచనాలకు మించి 99 స్థానాలు దక్కించుకుంది. 2019లో 52 స్థానాలకే పరిమితమవ్వగా ఈసారి గణనీయంగా పుంచుకుంది.

# తిరుమలలో వయోవృద్ధుల దర్శనం పై పుకార్లను నమ్మవద్దు : టీటీడీ

(మొదటి పేజీ తరువాయి..)

నెలల ముందుగానే ఆన్‌లైన్ కోటా ను విడుదల చేస్తోందని వెల్లడించింది. తిరుమలలోని తిరుమల నంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్, పీహెచ్‌సీ లైన్ ద్వారా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి వయోవృద్ధులు, దివ్యాంగులకు అనుమతిఇస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులు సరైన సమాచారానికి టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ను మాత్రమే సంప్రదించాలని అధికారులు కోరారు.

శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధులను తనిఖీ చేసిన అదనపు ఈవో

తిరుమలలోని శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీలను టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుంచి 12 వరకు జరుగనున్న నేపథ్యంలో నాలుగు మాడ వీధుల్లో ఉన్న వివిధ ప్రవేశ, బయటకు వెళ్లే దారి, హారతి పాయింట్ల గురించి తెలుసుకోవడానికి అన్ని గ్యాలరీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహన మండపం నుంచి ప్రారంభమై నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీలు, తిరుమల నంబి ఆలయం వద్ద కదిలే వంతెన, ఇతర సంబంధిత సమాచారాన్ని అధికారులు అదనపు ఈవోకు వివరించారు. ఆయన వెంట ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో నంద కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆ సత్తా చంద్రబాబు ఒక్కడికే ఉంది.. టీజీ వెంకటేశ్

(మొదటి పేజీ తరువాయి..)

ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే సత్తా చంద్రబాబుకే ఉందని అన్నారు. రాయలసీమనే కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే సత్తా చంద్రబాబుకే ఉందని మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ ప్రశంసలు కురిపించారు. రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగు, తాగు నీటి ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి కానున్నాయని ఆయన తెలిపారు. పెన్నా గోదావరి నదుల అనుసంధానానికి ముఖ్యమంత్రి భగీరథ యజ్ఞం చేస్తున్నాడని తెలిపారు. సిద్ధేశ్వరం బ్యారేజిని ఐకాన్ బ్రిడ్జిగా మార్చాలనే ప్రతిపాదనను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఫ్యాక్షన్‌ను అణిచివేయడంలో చంద్రబాబు దిట్ట అని టీజీ వెంకటేశ్ పొగిడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో అనుకూలమైన వాతావరణం ఉందని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

అమరావతి: అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను త్వరితగతిన ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆదివారం నాడు ఏపీ సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అధికారులకు మంత్రి అచ్చెన్న కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణీ చేశామని తెలిపారు.విత్తన పంపిణీపై తక్షణ అమలుకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అధిక వర్షపాతం నమోదు కావడంతో వరి పంటలు పాడయ్యాయని చెప్పారు. ఇప్పటికే వరి ఊడ్పుల కోసం సిద్ధంగా ఉన్న సుమారు 1406 హెక్టార్ల నారుమళ్లు, 33వేల హెక్టార్లలో నాట్లు పూర్తయిన వరి పంట ముంపునకు గురైందని చెప్పారు. రైతులు ఆందోళన చెందవద్దని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా సుమారు 6356 క్వింటాళ్ల వరి విత్తనాలను తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి జిల్లాలో గల ప్రతి రైతు సేవా కేంద్రాల వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా పంపిణీ చేయటానికి సిద్ధం చేశామని అన్నారు. అధిక వర్షాలతో నారుమళ్లు, నాటిన వరి పంటలు దెబ్బ తిన్న రైతులు 80% రాయితీపై తమ తమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా తీసుకోవచ్చని వెల్లడించారు. మంచి సాగు యాజమాన్య పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని అచ్చెన్నా యుడు కోరారు.

# సీనియర్లు దూరంగా.. జూనియర్లు పక్కచూపులు..

(మొదటి పేజీ తరువాయి..)



మాజీల మాయం వెనుక అసలు కథ ఏమిటో శ్రేణులకు అర్థంకావడం లేదట. వాస్తవానికి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కొందరు నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. వ్యవస్థలను అడ్డంపెట్టుకుని అరాచకాలకు పాల్పడ్డారానే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు అకారణంగా విపక్ష నేతలను దూషించడంతో పాటు దాడులకు ఉసిగొల్పిన ఘటనలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. ఈక్రమంలో వైసీపీకి దూరంగా ఉంటూ.. నోరు మెదపకపోతే తమను క్షమించేస్తారనే ఒక ఆలోచనతో సైలెంట్ అయి ఉండొచ్చనే చర్చ జరుగుతోంది.

## రైతులు అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం కొన్నిచోట్ల..

ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ద్వితీయశ్రేణి నాయకులను అధికారపార్టీలోకి వెళ్లిపోవాలని సీనియర్లే సూచిస్తున్నారట. తమను పార్టీలో చేర్చుకోరని.. ఈ పరిస్థితుల్లో కిందిస్థాయి క్యాడర్ కూటమి పార్టీల్లో చేరితే వారి రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బంది ఉండదనే ఆలోచనతో టీడీపీ, జనసేనలో చేరాలని కొందరు నేతలు సలహాలు ఇస్తున్నారట. మరోవైపు ఒక నలుగురైదుగురు నేతలు మినహా మిగిలిన సీనియర్ నేతలంతా ప్రస్తుతం కనిపించడంలేదని, వైసీపీ అధినేతకు టచ్‌లోకి రావడంలేదన్న చర్చ జరుగుతోంది. ఈక్రమంలో వైసీపీ అధినేత జగన్ తమ క్యాడర్‌ను కాపాడుకోవడానికి ఏమి చేస్తారనేది వేచి చూడాల్సి ఉంది.

# కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులు - శాస్త్రవేత్తల ముఖాముఖీ కార్యక్రమం



ఎమ్మిగనూరు: రేపు ఉదయం 10 గంటలకు కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి నందు రైతులు శాస్త్రవేత్తల ముఖాముఖీ కార్యక్రమం జరుగుతుంది అని ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరుగుతుంది, వర్ష భావ పరిస్థితిలో చేపట్టవలసిన సూచనలు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో రైతులకు పొద్దుతిరుగుడు పువ్వు మినీకిట్ విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. కావున ఆశక్తి గల రైతులు హాజరై తమ సందేహాలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. అలాగే కేవీకే లో కొర్ర విత్తనాలు, ట్రైకోడర్మ, సుడోమోనాస్ అందుబాటులో కలవు కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని డా. కే. రాఘవేంద్ర, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్. కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వారు తెలిపారు..

## యువత మాదకద్రవ్యాల దూరంగా ఉండండి
### - కూనవరం ఎస్సై కే శ్రీనివాస్




విఆర్ పురం, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, యువతలో చైతన్యం, అవగాహన పెరగని ఎస్సై కే శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం రేఖపల్లి ప్రధాన కూడలిలో యువతకు అవగాహన తీసుకొచ్చే ఒదుకుగాను ఆదివారం ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్, చింతూరు ఏఎస్పీ, రాహుల్ మీనా ఐపీఎస్, ఆదేశాల మేరకు కమ్యూనిటీ బిల్డ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం, విఆర్ పురం పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

## నియోజకవర్గ కన్వీనర్ గా అవకాశం కల్పించండి
## సీఎం చంద్రబాబు నాయుడును కలిసిన పద్దం వెంకటకృష్ణ



జిలుగుమిల్లి ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల నాయకులు పద్దం వెంకటకృష్ణ మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ గా అవకాశం కల్పించాలని కోరడం జరిగింది.. దానికీ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు త్వరలోనే నియోజకవర్గ సమస్య పరిష్కరిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది

## 567 జీవో తో 40 లక్షల
## 93 వేలమంది రైతులను ఆగంచేసిన కాంగ్రెస్
### బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డాక్టర్ జాడి రామరాజు నేత



ఆగస్టు 04 జనం రిపోర్టర్ : సోమవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యలు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు హమాలు చెయ్యలేక 567 జీవో తీసుకొచ్చి రైతులకు షరతులు విధించి 40 లక్షల 93 వేల చిన్నసన్నకారు రైతులను ఆగం చేశారాని అన్నారు తెలంగాణ రాష్ట్రము లో 1 కోటి 53 లక్షల ఎకరాల భూమి సాగుచేస్తున్న సన్న చిన్నకారు రైతులు 58 లక్షల 33వేలమంది వ్యవసాయ రైతులు ఉండగా 567జీవో తీసుకొచ్చి రైతులకు షరతులు విధించి తగ్గించి 17 లక్షల 40 వేల మంది రైతులకు రుణమాఫీ చేసి 40 లక్షల 93 వేలమంది రైతులకు రుణమాఫీ చేయకుండ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి స్థానిక ఎన్నికలలో రైతులే బుద్ధి చెప్పుతారని అన్నారు అదే విదంగా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను రైతులను మహిళా లకు హమాలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత మోసం చెయ్యడం ఏమిటని అన్నారు ఇప్పటికైనా 567 జీవో సవరించి రైతులకు షరతులు లేకుండా 40లక్షల 93వేల రైతులకు రుణమాఫీ చెయ్యాలని అన్నారు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోప్రతి రైతుకు రుణమాపీ అయ్యేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పైనా తెలంగాణా రైతుల పక్షాన బీజేపీ పోరాడతాదాని అన్నారు

## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి
## సీఎం చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వం
## కలిసిన పోలవరం నియోజకవర్గం నాయకులు



జీలుగుమిల్లి ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు నియోజకవర్గ సమస్యలు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిద్దామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడపార్టీ అరుణ్ కుమార్, తెలుగుదేశం యూత్ నాయకులు చిరంజీవి, మండల నాయకులు పద్దం వెంకటకృష్ణ గూడపాటి పుల్లారావు, గన్నమనేని సతీష్, పాల్గొనడం జరిగింది

## బీబీజే యువజన కమిటీ అధ్యక్షుడిగా పురాణం రమేష్



రామడుగు, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : రామడుగు మండలంలోని గోపాలరావుపేట్ బేడ బుడగ జంగం(ఎస్సీ) యువజన కమిటీ కోసం ఆదివారం సంఘం యువకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మాజీ 2 వార్డ్ సభ్యులైన పురాణం రమేష్ ను,సంగం గౌరవ అధ్యక్షులుగా కళ్లెం విజయ సిద్ధార్థ, పురాణం సంపత్ ను,ఉపాధ్యక్షులుగా భూతం మల్లేష్, తుర్పాటి అనిల్, ప్రధాన కార్యదర్శిగా విభూది రమేష్ ను అలాగే ఉప కార్యదర్శిగా విభూది మహేందర్, కోశాధికారులుగా కళ్లెం తిరుపతి, చల్ల కుమారును, సలహాదారులుగా టేకు గోపి, కిన్నెర యాదగిరి, కళ్లెం వెంకటేష్, కళ్లెం శివాజీ లను యువకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన సంఘానికి యువకులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు బాధ్యతలు కట్టబెట్టిన కుల సంఘం యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే భవిష్యత్తులో కులం అభివృద్ధికి, కులంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా....వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## సిని దర్శకులు బోయపాటిని సత్కరించిన విష్ణు



రామడుగు,ఆగస్టు 04 జనం రిపోర్టర్ :కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని భవాని రాజరాజేశ్వర దేవాలయానికి (శివాలయానికి) ఆదివారం విచ్చేసిన సినీ దర్శకులు బోయపాటి శ్రీను ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈసందర్భంగా గోపాలరావుపేట గ్రామానికి విచ్చేసినటువంటి బోయపాటి శ్రీనుని జాతీయ యువజన అవార్డ్ గ్రహీత అలువాల విష్ణు చిరు సత్కారం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు కిరణ్ కుమార్, మహేశ్వర్, గ్రామ యువకులు కొలిపాక కమలాకర్, గుండి రాజేశ్వర్, కొలిపాక మల్లేశం, ప్రవీణ్, చందు, మనోజ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపం లేకుండా త్వరగా పూర్తి చేయాలి
### - రేఖపల్లి సర్పంచ్ పునేం సరోజిని
### -సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన సర్పంచ్
### - త్వరిత గతినపూర్తీ చేయాలని సర్పంచ్ చూచన



వి ఆర్ పురం,ఆగస్టు 04 జనం రిపోర్టర్ : నాణ్యత లోపం లేకుండా సిమెంట్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని రాకపల్లి సర్పంచ్ పూణెం సరోజిని అన్నారు, మండలంలోని రేఖపల్లి పంచాయతీలో ఐదు లక్షలు మంజూరు అవటంతో సిసి రోడ్డు 104 మీటర్లు మేర పనులు మొదలుపెట్టడం జరిగిందని, ఆదివారం సర్పంచ్ సరోజిని తో పాటు సిపిఎం బృందం సిమెంట్ రోడ్లను పరిశీలించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ఏ అభివృద్ధి జరగలేదని రోడ్లన్నీ గోతులతో దారుణంగా ఉన్నాయని ఈ రోడ్డుపైన ప్రజలు రోడ్లు సౌకర్యాలు సరిగ్గా లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని రోడ్లపై నడవాలంటే చాలా ఇబ్బందికరంగా పరిస్థితి ఉందని వర్షం పడితే బురద అయి వాహనాలు ప్రజలు నడవలేక నానా ఇబ్బందులు పడుతున్న మండలంలోని గల కొన్ని రహదారులు బాగాలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అధికారులతో మాట్లాడి సిసి రోడ్డు మంజూరు చేపించామని గ్రామ ప్రజలకు వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ఈ సిమెంట్ రోడ్డు వేస్తున్నామని సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసి నాణ్యతతో నిర్మించాలని ఆమె సూచించారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ, మండల నాయకులు పంకు, సత్తిబాబు, , సిరప్ తాత బాబు రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం పంపిణీ




వి ఆర్ పురం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధిలోని రేఖపల్లి గ్రామ ప్రజలకు ఆదివారం స్థానిక సర్పంచ్ పూనం సరోజిని ,మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సిపిఎం జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ చేతుల మీదుగా బియ్యం అందజేయడం చేశారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులు రేఖపల్లి గ్రామాలో గ్రామ ప్రజలకు ఆదివారం బియ్యం అందజేయడం జరిగిందని వారు కూడా ముంపు లో ఒక భాగమేనని బాధ్యతలు అందరూ రేఖపల్లికి పునరవాసానికి రావడంతో ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వరద బాధితులు తో పాటు వీరికి కూడా అన్ని విధాలుగా ఆదు కుంటున్నామని అధికారులతో మాట్లాడి వీరికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని బియ్యం, బరకాలు, నిత్యవసర సరుకులు, వరద సహాయం 3, వేల రూపాయలు ఇస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో, సిపిఎం మండల నాయకులు పంకు. బాబు, సూరిబాబు, టిడిపి నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## నేవీ రాడార్ ఏర్పాటు ను వెంటనే విరమించాలి..!!
### ప్రకృతిని విధ్వంసం చేసే ప్రాజెక్టు ను నిలిపివేయాలి...!!
### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్..!!




వికారాబాద్ జిల్లా ఆగస్టు 4 పూడూర్ ఆగస్టు 04 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా, పూడూరు మండలంలోని దామగుండం ప్రాంతంలో గల ప్రశాంతమైన అడవి ప్రాంతంలో నేవీ రాడార్ ఏర్పాటు వెంటనే నిలిపివేయాలని వికారాబాద్ జిల్లా లి ఏఐకేఎంఎస్ , పి ఓ డబ్ల్యు , పిడిఎస్యు కమిటీల ఆధ్వర్యంలో పూడూరు లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సేవ్ దామగుండం సేవ్ వికారాబాద్అంటూ నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వై మహేందర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి మల్లేష్ , జిల్లా కన్వీనర్ వై గీత లు మాట్లాడుతూ దాదాపు 12,00,000 లక్షల చెట్లు వినాశనం చేస్తూ ఏర్పాటు చేసే రాడార్ స్టేషన్ వెంటనే నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. భారత రాజ్యాంగంలో 48- ఏ ఆర్టికల్ నిబంధనకు వ్యతిరేకంగా ఈ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారని, దానితోపాటు పర్యావరణ పరిరక్షణ చట్టానికి వ్యతిరేకంగా ఏర్పాటుకు సిద్ధమైన ఈ ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని, కనీసం ప్రజల అభిప్రాయాన్ని కూడా తీసుకోకుండా, పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న వారి అభిప్రాయం తీసుకోకుండా, పర్యావరణ శాస్త్రవేత్తల పర్యవేక్షణ లేకుండా, ప్రశాంతమైనటువంటి అడవి సంపద కలిగిన దామగుండం ప్రాంతంలో పర్యావరణాన్ని వినాశనం చేయడానికి పూనుకుంటే ఊరుకునేది లేదని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న పోరాటాల సిద్ధమవుతామని తెలియజేయడం జరిగింది. ఈ అడవి ప్రాంతం లో చాలా రకరకాల జంతువులు, రకరకాల పక్షులు, రకరకాల ఔషధ మొక్కలు కలిగి ఉన్న ఈ అడవి ప్రాంతంలో ఈ నేవీ రాడార్ ఏర్పాటు వల్ల ఇవన్నీ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని ప్రకృతిని విద్వాంశం చేసే ఏ అభివృద్ధి కూడా సరైనది కాదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేష్, జిల్లా నాయకులు రాములు, విద్యార్థి సంఘ నాయకులు జయపాల్, శ్రీకాంత్ అశోక్, సురేష్ ,ప్రభావతి, శ్రీశైలం , మహేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్వ వెంకటయ్యకు “10 వేల” ఆర్థిక
## సహాయంతో వైద్య సేవలందిస్తున్న “వడ్ల నందు”



వికారాబాద్ జిల్లా ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన కుర్వ వెంకటయ్యకు ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆపరేషన్ చేసి కాలులోని రాడ్ ని బయటకు తీయడానికి వికారాబాద్ పట్టణంలోని మెడిక్యూర్ ఆస్పత్రికి 10 వేలు ఆర్థిక సహాయంతో హాస్పిటల్ కి పంపించి మరియు వైద్య సహాయం అందింపచేస్తున్న వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ “వడ్ల నందు”. మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎవరికి ఏ కష్టం ఇబ్బందులు ఉన్న వారికి సహాయ సహకారాలు చేసే విధంగా మన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మనకు అందరికీ ఆదర్శంగా ఉందంటూ ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్లం పార్లమెంటు పరిధిలో ఉన్న గ్రామం ప్రజలకు కొండ మనకు అండగా ఉన్నాడంటూ ఆయన తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా మనకు పిలిచే పలికే నాయకుడే మన తెలంగాణ ముద్దుబిడ్డ మొహీనాబాద్ మండలం పెద్ద మంగళవారం గ్రామం చెందిన వాడు కాబట్టి మనకు 24 గంటలు అందుబాటులోనే ఉంటారంటూ కాంసెన్సీ ఇంచార్జ్ వడ్ల నందు పేర్కొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి
## - కూనవరం ఎస్సై కే శ్రీనివాస్



విఆర్ పురం, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, యువతలో చైతన్యం, అవగాహన పెరగని ఎస్సై కే శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం రేఖపల్లి ప్రధాన కూడలిలో యువతకు అవగాహన తీసుకొచ్చేందుకుగాను ఆదివారం ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్, చింతూరు ఏఎస్పీ, రాహుల్ మీనా ఐపీఎస్, ఆదేశాల మేరకు కమ్యూనిటీ బిల్డ్ ప్రోగ్రాంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం, విఆర్ పురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల దానా పంపిణీ




వి ఆర్ పురం, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : గోదావరి వరదలు కారణంగా గత రెండు వారాలుగా పశు వులు మేత లేక ఇబ్బంది పడుతున్నాయని, ప్రభుత్వానికి విన్నవించగా ప్రభుత్వం ద్వారా సమకూర్చిన పశు వుల దానాను ఆదివారం వెలుగ కార్యాలయం ఆవరణ లో సర్పంచ్ పూనం సరోజిని, సిపిఎం జిల్లా నాయకులు పూనం సత్యనారాయణ, చేతుల మీదుగా పశువుల యజ మానులకు దానను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువన కురిసిన వర్షాలకు శబరి గోదావరి నదులు ఉప్పొంగటముతో మండలంలోని అన్ని గ్రామాలు వరదకు గురయ్యాయని పశువులు మేత దొరకటం లేదని వరద తగ్గిన పొలాలలో బురదతో నిండి ఉందని కనీసం ఎక్కడ కూడా మేత దొరకని పరిస్థితి కలిగిందని పశువులు వ్యాధులకు గురు అవుతున్నాయన్నారు. పశువులు ఆకలితో రహదారులపై ఉన్న పేపర్లు ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల వ్యాధుల అనేక వ్యాధుల బారిన పడుతున్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని వెటర్నరీ అధికారులతో మాట్లాడి పశువులకు దానాను తెప్పించామని మండలంలో పశువుల యజమానులు తమ పశువులకు దానాను తీసుకువెళ్లాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, చిన్న మట్టపల్లి ఎంపిటిసి ప్రదీప్ కుమార్ మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, సోల యేసు ,మోఢెం వెంకన్నబాబు పినబోయిన శ్రీను మోడెం రాము, సోల వరహాలరావు మాణికల నరేంద్ర కుమార్ భాష బోయిన నాగేశ్వరరావు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..!!
### -350 మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది..!!
### -నిరంతరంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎంపీ సహకారంతో వైద్య సేవలు అందిస్తాం..!!
### -వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ “వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 04 జనం రిపోర్టర్ : భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ ద్వారా వడ్ల నందు స్వగ్రామం ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ లో ఉచిత వైద్య శిబిరం” నిర్వహించడం జరిగింది.వైద్యులు గ్రామ ప్రజలకు కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన తదితర వైద్య సేవలు అందించారు.మారుమూల గ్రామంలో పుట్టి ఉన్నత చదువులు చదివి అంచలంచలుగా ఎదుగుతున్న వడ్ల నందు సొంత ఊరు ప్రజల కోసం వైద్య సేవలు అందించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్ తాజా మాజీ సర్పంచ్ పరమేష్, ఉప సర్పంచ్ యాదయ్య, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీశైలం, యాదయ్య, లాలయ్య, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ కేశవ్, డాక్టర్ హైమావతి, డాక్టర్ రుత్విక్, డాక్టర్ నిషా ప్రియా, క్యాంపు కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, 20 మంది సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యలు చేసుకున్న అగ్రిగోల్డ్ బాధిత
## కుటుంబాలకు 5 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి...
### -అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేసి బాధితులకు ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి....
### -ఖనిలోలో అగ్రిగోల్డ్ యాజమాన్యం సంస్థ దిష్టిబొమ్మ దగ్ధం....
### -మద్దెల దినేష్....




రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : చిన్న చితక పనులు చేసుకుంటూ రెక్కలు ముక్కలు చేసుకొని తమ రక్తాన్ని చెమటగా మార్చి కష్టపడి మధ్యతరగతి, దిగువ తరగతి వ్యక్తులు అనేక కష్టనష్టాలతో ఎంతో కొంత దాచుకొని తమకు ముందు ముందు అవసరాల నిమిత్తం పిల్లల కొరకు, వివాహల కొరకు, ఇంటి నిర్మాణాల కొరకు,వృద్ధుల జీవనం కొరకు అద్భుతమైన అభివృద్ధి అని నమ్మించి మోసం చేసిన సంస్థ అగ్రిగోల్డ్ సంస్థ అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.అదివారం రోజున అగ్రిగోల్డ్ భాదితుల ఆధ్వర్యంలో ఖని ప్రధాన చౌరస్తాలో అగ్రిగోల్డ్ యాజమాన్యం దిష్టి బొమ్మ పట్టుకొని ర్యాలీ తీసి అనంతరం దహనం చేయడం జరిగింది. అనంతరం మద్దెల దినేష్ ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం.ఏ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉపాధ్యక్షులు కొమ్మ చందు యాదవ్ లు మాట్లాడుతూ. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతంలో అనేక మంది అగ్రిగోల్డ్ సంస్థలో ఏజెంట్ల ద్వారా అనేకమంది బాధితుల చేరడం జరిగిందని, దాదాపు ఇక్కడ 3 వేల పై చిలీక ఏజెంట్లు ద్వారా చేరి ఇటు కష్టమర్లు అటు ఏజెంట్లు అన్ని రకాలుగా ఆర్థికంగా నష్టపోయారన్నారు.ఒక్కో ఒక్కరికి ఇక్కడి ప్రాంతంలో దాదాపు 10 లక్షల నుండి 20 లక్షల రూపాయిలు వరకు రావాల్సి ఉందన్నారు. అగ్రిగోల్డ్ సంస్థ నిర్వాహకులు జనాల సొమ్ముతో జల్సా చేసి దివాలా తీసి మోసం చేసి బాధితుల కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి వారిని ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపించడం జరిగిందన్నారు. పెట్టిన డబ్బులు రాక ఆర్థికంగా, మానసికంగా, కృంగిపోయి అనారోగ్యానికి గురై అనేక అవస్థలు పడుతున్న వారు ఎందరో ఆత్మహత్యలు చేసుకునేవాళ్లు ఎందరో ఈ ప్రాంతంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వమే జప్తు చేసి 420 కోట్ల రూపాయలు, బాధితులకు చెల్లించాలనీ, చనిపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు ఐదు లక్షల రూపాయల ఎక్స్రేషియా చెల్లించాలని, రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఏపీ ప్రభుత్వం తరహాలో మన రాష్ట్రంలో ఉన్న 2 లక్షల 66 వేల 944 కుటుంబాలకు, మానవతా దృక్పథంతో అగ్రిగోల్డ్ లో పెట్టిన డబ్బులను తిరిగి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిపిఐ శాసన సభ పక్ష నేత కూనమనేని సాంబశివరావు దృష్టికి తీసుకెళ్ళడంతో అగ్రిగోల్డ్ బాధితులు, సహారా బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు అసెంబ్లీ చర్చించడం పట్ల బాధితుల పక్షాన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు,అగ్రిగోల్డ్ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అగ్రిగోల్డ్ బాధితులు తో బాధితులకు న్యాయం జరిగేంత వరకు ఎన్ని అడ్డంకులు వచ్చినా పెద్ద ఎత్తున పోరాటాల చేస్తామని దినేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఘనంగా సమత ఫౌండేషన్ సభ్యుడి కుమారుడు మన్న్య జన్మదిన వేడుకలు...

## -ఆశ్రమ చిన్నారులకు , కేకు మిఠాయిలతో పాటు నోటుబుక్కులు, పెన్నులు పంపిణి....

## -తబితాశ్రమ నిర్వాహకుడి సేవలు అభినందనీయం...

## -సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : రామగుండం, సమతా ఫౌండేషన్ సభ్యుడు మాదరవేణి శ్రీనివాస్- శ్రీజ దంపతుల కుమారుడు మన్న్య 5వ. జన్మదిన వేడుకలు తబిత ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ హాజరై చిన్నారి మన్న్య చేత కేక్ కట్ చేపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భవిష్యత్తులో మన్న్య ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లుతూ పెద్ద ఐపీఎస్ ఆఫీసర్ కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సమాజసేవలో ముందుండాలని, వారి వారి శుభకార్యాలు ఇలాంటి పిల్లల మధ్య కార్యక్రమాలు జరుపుకోవాలని తెలిపారు. రామగుండం పట్టణంలో ప్రేమపూర్వక వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. తబిదాశ్రమ నిర్వాహకులు గత కొన్ని సంవత్స రాలుగా నిరాశ్రయులకు సేవలంది స్తున్నారని అభినం దించారు. తమ సమతా ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆశ్రమంలోని పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు నోటు పుస్తకాలు పెన్నులు, కేకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు చీదురు వసంతరావు, మాధరవేని మధు, చీమల ఆనంద్, ఎం రాజేష్, రాకేష్, సంగా వరన్, ఆసరి మధు, మాదరవేణి కావ్యశ్రీ, దివ్యశ్రీ , గెల్లు కీర్తన, గౌతమ్ సాయి, ,తభిత ఆశ్రమ నిర్వాహకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ పేట సర్పంచుకు సతీ వియోగం



రేపల్లె ఆగస్టు 04 జనం రిపోర్టర్ : నిజాంపట్నం మండలం హరీస్ పేట గ్రామ సర్పంచ్ చిప్పల వెంకటేశ్వరరావు భార్య చిప్పల వెంకటేశ్వరమ్మ ఆదివారం హరీస్ పేట గ్రామం తమ స్వగృహం నందు అనారోగ్య కారణం గా స్వర్గస్తులైనారు. వారి భౌతికకాయాన్ని నిజాంపట్నం మండల ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల వెంకట హరనాథ్ బాబు , నిజాంపట్నం ఎంపీటీసీ నాజర్ ఖాన్, వైసీపీ నాయకులు గురునాద్ నగర్ సర్పంచ్ అశోక్,బూత్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వరావు, చిరంజీవి మాష్టారు, సైకం సూర్య చంద్రరావు, కొక్కిలిగడ్డ రాజేష్, ధనుంజయ రావు తదితరులు సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు.

# శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా రవిసింగ్ ఏకగ్రీవ ఎన్నిక



కుత్బుల్లాపూర్ ఆగస్టు 04 జనం రిపోర్టర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్, గాజులరామారం లోని శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. భవన నిర్మాణ కార్మిక కమిటీలో ఎన్నో రోజుల నుంచి కార్మికుల పట్ల అండగా ఉంటూ కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి సింగ్ ను ఏకగ్రీవంగా శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, ఈ కమిటీలో ఉప అధ్యక్షునిగా ఏం విట్టల్, రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి సహదేవ్, అఖిల్ షేక్, కోశాధికారి బాబూజీ, తలారి దుర్గయ్య, నాగరాజు, డేవిడ్ రాజు, ఆర్గనైజర్ గా స్వామి, రమేష్ సాగర్, మాణిక్యం, నరసింహ, దాస్, అడ్వైజర్స్ పాండు సాగర్ ఎం.శ్రీను, ఎస్.శ్రీను,కమిటీ సభ్యులు పరశురాం, ఎం.రఫీ, రాము, లంబాడి రమేష్, రవి... నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం తర్వాత జెండా ఆవిష్కరణ మరియు కమిటీ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక కమిటీ సభ్యులు మరియు స్థానిక కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

# 6వ. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డివిజన్ బాట కార్యక్రమం....



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 6వ. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అదేశాల మేరకు, శాసన సభ్యులు సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ ఆదివారం డివిజన్ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందర్భంలో డివిజన్లోని ప్రతీ ఇంటింటికీ తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని , ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మనాలి ఠాకూర్ అన్నారు.అదేవిధంగా డివిజన్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో ఎల్.ఓ.సీ పొంది వైద్య చికిత్స తీసుకున్న బింగి రాజేశం ఎమ్మెల్యే కి, మనాలి ఠాకూర్ కి, డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ డివిజన్ బాట కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆరో డివిజన్ ఉపాధ్యక్షులు, డివిజన్ ఎస్సీ, బీసీ, మహిళా, మైనారిటీ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న ఆఫీసర్లను సన్మానించిన సామిల్ అసోసియేషన్



కరీంనగర్, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్తున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,చొప్పదండి సెక్షన్ ఆఫీసర్లకు చొప్పదండి సామిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడుకోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సి హెచ్ ఎఫ్ బాలామణి మరియు బదిలీపై వెళ్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , చొప్పదండి సెక్షన్ ఆఫీసర్ భరణ మరియు కొత్తగా జాయిన్ అవుతున్న కరీంనగర్ అటవీ క్షేత్ర అధికారి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సౌకత్ హుస్సేన్ చొప్పదండి సెక్షన్ ఆఫీసర్ జి శ్రీనివాస్ మరియు చొప్పదండి సామిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలిగేటి లక్ష్మీనారాయణ మరియు సామిల్ యజమానులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , సులువ సంతోష్, ముద్దం తిరుపతి గౌడ్,గుంటి ఎల్లయ్య,అనుపురం లింగయ్య,ఎలిగేటి రాములు,సులువా సంతోష్,సులువా రాజేందర్,పూసల సతీష్,పూసల శ్రీనివాస్,వడ్లూరి లచ్చన్న సులువ రాజనర్సు పాల్గొన్నారు.

# ప్రధమ చికిత్సలో శిక్షణ ప్రతి సామాజిక కార్యకర్తకు అత్యవసరము.



రేపల్లె ఆగస్టు 04 జనం రిపోర్టర్ : స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రేపల్లె లోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ కేర్ హాస్పిటల్ లోని టీం సభ్యులందరికీ ఫస్ట్ ఎయిడ్ అనగా ప్రధమ చికిత్సకు సంబంధించి తిరుపతికి చెందిన రాష్ట్ర రిసోర్స్ పర్సన్ రత్న శేఖర్ తో ఒకరోజు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని పరిస్థితులలోనూ ఫస్ట్ ఎయిడ్ అందించే విధానం గురించి రిసోర్స్ పర్సన్ తెలియజేశారు ప్రధానంగా సిపిఆర్ ఏ విధంగా నిర్వహించాలో డిమానిస్ట్రేషన్ చేసి చూపించడమే కాకుండా అందరి చేత డిమాని స్టేషన్ చేయించారు.. శిక్షణ కార్యక్రమం మొత్తం పార్టిసిపేటరీ మెథడ్ లో రిసోర్స్ పర్సన్ నిర్వహించటం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ అయిన ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త విధిగా ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ను పొందాలని తెలిపారు అతిముఖ్యంగా సిపిఆర్ లో నిష్ణాతులు కావాలని అలాంటప్పుడే సాటి మనిషి ప్రాణాలు పోకుండా అత్యవసర సమయాలలో ప్రధమ చికిత్సను అందించవచ్చని ఆ విధంగా హాస్పటల్ కు చేరేవరకు అతని ప్రాణాలను కాపాడవచ్చు అని అది ఒక సిపిఆర్ చేయడం వలననే సాధ్యపడుతుందని తెలిపారు. అలానే అన్ని విపత్కర పరిస్థితుల్లోనూ ప్రమాద పరిస్థితుల్లోనూ ప్రధమ చికిత్స ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అందరూ శ్రద్ధతో ఈ ప్రథమ చికిత్సను నేర్చుకుని తమ నైపుణ్యతలను పెంచుకోవాలని డాక్టర్ వసంతం వీరరాఘవయ్య సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభ కార్యక్రమంలో రేపల్లె మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రముఖ టెక్నీషియన్ కె . సాంబశివరావు, రెడ్ క్రాస్ సిబ్బంది అడుసు మల్లి ప్రభాకరరావు మరియు సయ్యద్ కరీముల్లా లు, బ్లడ్ బ్యాంక్ కార్యకర్తలు మరియు సంజీవని ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన ధన్యవాదాలు తెలిపిన, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి.

## పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భుష్పక సంతోష్ మహరాజ్ ....



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఆగస్టు 1న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా ఏబీసీడీ వర్గీకరణకు అనుకూల తీర్పు హర్షం వ్యక్తం చేస్తూ, కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ కి ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహరాజ్ ప్రత్యక ధన్యవాదములు తెలిపి స్వీట్ తినిపించి, అనంతరం మాట్లాడుతూ. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ద్వారానే ఇది సాధ్యమైందని, ఆధునిక భారత దేశ ఉద్యమాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించే విధంగా రిజర్వేషన్ ఫలాలు అందని కోట్లాదిమంది మాదిగ, ఇతర ఉపకులాల జీవితాల్లో వెలుగులు నింపిన, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర ప్రభుత్వ సహాయ సహకార అందించి వెన్నుదన్నుగా ఉండి మాకు న్యాయం చేసి సమాన భాగం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు, అనంతరం కేంద్ర ఓం సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా మీకు అభినందనలు అంటూ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు భూష్పక సంతోష్ మహరాజ్ ని శాలువాతో సన్మానించి,స్వీట్ తినిపించి ఆనందం వ్యక్తం చేశారు, ఏబిసిడి వర్గీకరణ ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి ఎల్లప్పుడూ కేంద్ర ప్రభుత్వం నేను, అండదండగా ఉంటానని, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సంఘానికి నా పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘల నాయకులు సది, అంజ, ప్రవీణ్, కిరణ్, సాయి, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# హార్ట్ ఎటాక్ తో వైసీపీ నాయకుడు అకాల మృతి



రేపల్లె ఆగస్టు 04 జనం రిపోర్టర్ : వైసీపీ నాయకుడు దాసరి ఫల్గుణ ఆదివారం రేపల్లె నుండి హైదరాబాదు వెళుతుండగా మార్గమధ్యంలో హార్ట్ ఎటాక్ రావడంతో విజయవాడ వైద్యశాలకు తీసుకువెళ్లారు అప్పటికే ఫల్గుణ మృతి చెందినట్లు డాక్టర్లు తెలియజేశారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఎప్పుడు చిరునవ్వుతో, అందరిని సరదాగా పలకరిస్తూ, స్నేహానికి చిరునామా నువ్వే అన్నట్లుగా అందరితో కలిసిమెలిసి ప్రతి విషయంలోనూ ముందుండి, సమస్యలను పరిష్కరిస్తూ ముఖంపై చి దారునవ్వులు ఎల్లప్పుడూ చిందిస్తూనే ఉంటాడని ఎంత కష్టంలోనైనా బాధను ముఖంలో కనిపించకుండా నవ్వుతూ ఉంటావు. నిలువెత్తు నిదర్శనం నీవే అనుకుంటాము అలాంటి నీవు అందరి స్నేహితులను శోక సముద్రంలో ముంచి, స్నేహితుల దినోత్సవం రోజున నీవు లేవు అనే పదాన్ని జీర్ణించుకోలేకపోవుచున్నాము అన్నారు మరియు, రేపల్లె వైఎస్ఆర్సిపి పార్టీ ఒక విశ్వాస పాత్రుడైన, ఒక ఆత్మ బంధువును కోల్పోయినందుకు చింతిస్తున్నాము అని తెలియజేశారు వారు మృతికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు వారి సోదరుడు మోపిదేవి వెంకట హరినాథ్ బాబు పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి వైసీపీ నాయకులు అల్లం శెట్టి శ్రీనివాసరావు చెమట బాలాజీ చిత్రాల గోవిందు బేతపూడి కోటేశ్వరరావు కేవీపీ స్వామి వైసీపీ నాయకులు సంతాపం తెలియజేశారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు

# దిటి బాలరాజు ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు...



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ :ఆదివారం స్థానిక ప్రధాన చౌరస్తా వైట్ హౌస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దిటి బాలరాజు ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా, కేకులు కట్ చేసి సీట్లను పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ. పార్టీలకు అతీతంగా కుల ,మతాలకు అతీతంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి పరుచుకోవాలని,ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉంటామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చెరుకు బుచ్చిరెడ్డి, పోలు భాస్కర్, మోహిత్ సన్నీ, ఎండి హమీద్, మహంకాళి అంజయ్య, బెంది .నాగభూషణం గౌడ్,పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీ నరసయ్య, జనహిత శీను, బాలసాని స్వామి గౌడ్, మంద రమేష్, అప్ప రాజు, గంగాధర్, వెంకటి, తదితరులు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ముఖద్వారమైన ఏలేశ్వరం రోడ్డుకు మరమత్తులు ఎమ్మెల్యే శిరీషా దేవి



రాజవొమ్మంగి,ఆగస్టు 04 జనం రిపోర్టర్ :గిరిజన ప్రాంతాల నుండి మైదానా ప్రాంతాలైన ఏలేశ్వరం రాజమండ్రి కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్ళాలంటే ముఖద్వారమైన ఏలేశ్వరం గొంటు వానిపాలెం జడ్డంగి అన్నవరం రోడ్డుపై గిరిజన ప్రాంతాల ప్రజలు వెళ్ళాలి ఏండ్లు గడచిన ఈ రోడ్డు అధ్వాన్న స్థితి గురించి ఏజెన్సీ ప్రాంత వాసులకు తెలిసిందే ఈ నేపథ్యంలో ఆదివారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ఆమె భర్త నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు విజయభాస్కర్ లు ప్రజా ప్రయాణ రవాణా ప్రయోజనార్థం ఏలేశ్వరం గొంటువానిపాలెం జడ్డంగి అన్నవరం రోడ్డు మరమత్తులు పనులను గొంటువానిపాలెం లో కొబ్బరికాయ కొట్టి ఆమె పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు తగ్గగానే ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో పాటు రాజవొమ్మంగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు జెడ్పీటీసీ వడుగుల జ్యోతి,ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు,తెలుగుదేశం ,జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మాదిగ రిజర్వేషన్ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారు....

## -ఖనిలో చంద్రబాబు, అంబెడ్కర్, మంద కృష్ణల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన టిడిపి శ్రేణులు...

## -జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ కు అనుకూలంగా తీర్పు....



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరం లో ఉమ్మడి రాష్టంలో ఏ బి సి డి, వర్గీకరణ చేసి మాల, మాదిగ ఉపకులాలకు 22000 మంది కి ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేసి దేశం లోని దళితలకు న్యాయం జరగాలని మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటనికి, నరేంద్ర మోడీ ఇచ్చిన మాటకు చేయతగా నిలిచారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వర్గీకరణకు సహకరించారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింగరేణి కాలరీస్ లెబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు అన్నారు. నిన్న సుప్రీం కోర్ట్, ఆనాడు చంద్రబాబు వేసిన జస్టిస్, జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ కు అనుకూలంగా తీర్పు రావడం అన్ని రాష్టాలకు వర్గీకరణ చేసుకునే పూర్తిస్వేచ్ఛని, ఏడుగురు సభ్యులు తోకూడిన నాయమూర్తులు తీర్పు నిచ్చినారు. ఈ సందర్భంగా గోదావరిఖని టిడిపి కార్యాలయంలో శనివారం అంబెడ్కర్ విగ్రానికి, పూల మాల వేసి స్వీట్స్ పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల ఏడుకొండలు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ముదిగంటి దామోదర్ రెడ్డి, టిఎన్టిసి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు చిటికెల రాజలింగం ,సింగరేణి కోల్ వేస్ లేబర్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెగడపల్లి రాజనర్సు, టిఎన్టిసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కోశాధికారి ఆఫీసు ఇంచార్జి ఉండబోయిన ఓదెలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నరెడ్డి స్వరాజ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి బిక్కిం వీరేందర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బరిగెల కళావతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి చిట్యాల అశ్విని, రాష్ట్ర మహిళా కార్యదర్శి పాత నరసింహారావు, ఐటీడీపీ జిల్లా నాయకులు రామగిరి రాజేశ్వరి, ఎస్సీ సెల్ కార్యదర్శి సుందెల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కడప దర్గా బాబా శిష్య బృందంరేపల్లె బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం



రేపల్లె ఆగస్టు 04 జనం రిపోర్టర్ : కడప దర్గా పదవ పీఠాధిపతి హజ్రత్ కాజా సయ్యద్ ఈనుల్లా అమీనుల్లా వారి జన్మదినం సందర్భంగా వారి శిష్య బృందం రేపల్లె పట్టణానికి సంబంధించి శిష్యులు 25 మంది ఆదివారం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు కి స్వచ్ఛంద రక్తదానం చేశారు .ఈ సందర్భంగా మగ్దూం ,భాష ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా చైర్మన్ వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య నేతృత్వంలో ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు కరిముల్లా ,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాల్లో కల్లా రక్తదానం మహెూన్నతమైనది. ప్రతి ఒక్కరు రక్తదానం పెంపొందించుకోవాలని డాక్టర్ తెలియజేశారు. త్వరలో యువతకి ముస్లిం యువతకి ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కొలసాని పృథ్వి గణేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభావం ( ఇంపాక్ట్)' శిక్షణకు హాజరైన మేజిక్ రాజా....



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహణలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో... హైదరాబాద్ హరిహర కళాభవన్ లో ఈనెల 1, 2, 3 తేదీలలో మూడు రోజులపాటు జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులకు, స్థానిక మోటివేషనల్ స్పీకర్ మేజిక్ రాజా శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, మాస్టర్ స్టోరీ టెల్లర్ చొక్కాపు వెంకటరమణ తాను తయారుచేసిన పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్స్ కు పనికొచ్చే మోటివేషన్ కార్డుల సెట్ 'కథాకేళి'ని రాజాకు బహూకరించారు. కాలిగ్రఫీ, మోటివేషన్, మెమరీ టెక్నిక్స్ పై పుస్తకం రాసిన ట్రైనర్ మన్నెం రామారావు కలిసి, తాను కాలిగ్రఫీ నేర్చుకున్న కాలంలో తిరుపతిలో రాజా మోటివేషన్ క్లాసులకు అటెండ్ అయ్యానని, అవి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, బాల లత, రామ్ జలదుర్గం, శ్రీపాద రామ్, వేణు భగవాన్, గంప నాగేశ్వర్ రావు, సుకుమార్, అమోగ్ దేశపతి తదితరుల ప్రసంగాలు తనకెంతో ప్రేరణ కలిగించాయని రాజా తెలిపారు.

# హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబాను దర్శించుకున్న పొన్నూరు మైనారిటీ నాయకులు.



పొన్నూరు, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : గంధ మహెూత్సవం సందర్భంగా మహారాష్ట్ర లోని హుజూర్ హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా ను దర్శించుకుని తిరిగి ఆదివారం పొన్నూరు చేరుకున్న మైనారిటీ నాయకులు. మహారాష్ట్రలోని నాగపూర్ తాజుద్దీన్ బాబా లో వేంచేసియున్న హుజూర్ హజరత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా గంధ మహెూరీత్సవం సందర్భంగా పొన్నూరు పట్టణంలోని డఫ్ పేటకు చెందిన మైనారిటీ నాయకులు, మత పెద్దలు పాల్గొని బాబావారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రార్థనలు చేశారు. పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కూటమి ప్రభుత్వం ప్రజా పాలన చేయాలని ఆకాంక్షించి వారు బాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెదేపా మైనారిటీ నాయకుడు లాడెన్ మొయిద్దీన్ ఆదివారం మీడియాకు తెలిపారు. నాగపూర్ తాజుద్దీన్ బాబా మహిమలను వివరించారు.

## సుప్రీంకోర్టు తీర్పును ప్రతి ఒక్కరు గౌరవించాలి....

### ఎస్ సి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బుషిపాక సంతోష్ ,కార్పొరేషన్ అధ్యక్షుడు కుక్క గంగా ప్రసాద్....



రామగుండం **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలో అంబేద్కర్ చౌక్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు షెడ్యూల్ కులాల ఏ బి సి డి వర్గీకరణకు సమర్థిస్తూ, ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుషిపాక సంతోష్ మహారాజ్ , రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కుక్క గంగా ప్రసాద్ అన్నారు.ఈ రోజు రామగుండం అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి ఎస్సీ రిజర్వేషన్ లు మాదిగ మాదిగ ఉపకులాలకు అందరికీ అందలేకపోతున్నాయని, ఏబిసిడి వర్గీకరణ ద్వారా అందరికీ సమాన న్యాయం జరుగుతుందని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటిన తీర్పును ఇచ్చింది అని, ప్రతి ఒక్క మాదిగ ఉపకులాలకు అట్టడుగు వర్గాలకు మేలు చేసే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని ,ప్రతి ఒక్కరు అత్యున్నత న్యాయస్థానం తీర్పును శిరసా వహించాలని, మాల మాదిగ ఉప కులాల అందరూ అన్నదమ్ములు కలిసి ఉండాలని మరియు మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ తీర్పుకు అనుకూలంగా ఉన్న రాజకీయ , ప్రజా సంఘాలు ప్రజా ప్రతినిధులు ఎలలేని కృషిచేసి వెన్నుదన్నుగా నిలిచి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి మాదిగ జాతి యావత్తు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందని, సుదీర్ఘకాలంగా మాదిగ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణ జరగాలని 30 సంవత్సరాల నుండి ఉద్యమం చేసి సాధించి తీసుకొచ్చిన మందకృష్ణ మాదిగ కు ఉద్యమ వందనాలు తెలియ చేస్తున్నామని, అలాగే ఏ బి సి డి వర్గీకరణ ఉద్యమంలో పోరాటం చేసి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఎన్నో అవమానాలు భరించి, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ఉద్యమాభి వందనాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్, అంబేద్కర్ సంఘం నాయకులు మనమల్ల రమేష్, మాట్లాడుతూ. మాదిగ ఉపకులాల్ల ఏబిసిడి వర్గీకరణ ఇరుముడి గ్రామంలో 1994లో 20 మంది తోటి స్థాపితమై ఢిల్లీ నుంచి గల్లి దాకా పాకి ఈరోజు రిజర్వేషన్ ఏర్పరిచిన గణిత మందకృష్ణ మాదిగ తగ్గుతుంది. రిజర్వేషన్ పోరాటమే కాకుండా ఆరోగ్యశ్రీ గాని వికలాంగుల సంక్షేమం కోసం గానీ, పెన్షన్ల పెంపు కోసం గానీ చేసిన పోరాటం కేవలం మందకృష్ణ మాదిగ కె దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్వల రాయమల్లు, ఈదునూరి పోచం, సుందిల్ల సదనందం, జూల రవి, దారంగుల కుమార్, ఈదునూరి సదానందం , లంక దాసరి సదానందం, గుర్రం సాయిలు, బింగి శంకర్, సుందిళ్ల బాబు, కాసిపేట మల్లేష్, తిరుపతి, భానుచందర్, నాథరి మోజెస్, ముత్తారం శ్రీనివాస్, ఆర్ముల్లా సదానందం, భీమ శ్రీనివాస్, ఆర్ముళ్ల రాయలింగు, గంగారం, మహేందర్, రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్దర్ వర్ధంతిని జయప్రదం చేయండి...

### సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :**ఆగస్టు 6 న ఎన్టీపీసీలో సమత సైనిక దళ్ ఆధ్వర్యంలో జరిగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఎల్లప్పుడూ ప్రజల మనిషిగా ,అందరిలో ఒకరిగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై చివరి శ్వాస వరకు ఉద్యమించారని తెలిపారు. కవులు కళాకారులు,కుల సంఘాల నాయకులు, విద్యార్థులు మేధావులు, బుద్ధి జీవులు ప్రతి ఒక్కరు ఆగస్టు 6న సాయంత్రం 4 గంటలకు ఎన్టిపిసి ఎఫ్సి ఐ కూడలికి వచ్చి గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని గద్దర్ కు నివాళులర్పించాలని కోరారు.

## పెద్దాపూర్ లో ఘనంగా గంగా మాత బోనాల పండుగ

### పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి, **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామ గంగపుత్ర సంఘం సభ్యులు బోనాల కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి రఘువీర్ సింగ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. తదనంతరం గంగపుత్ర కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పెద్దపల్లి రాజేందర్ కమిటీ సభ్యులు మరియు నాయకులు పెద్దపల్లి ఆనంద్, ఆర్.సాయినాథ్, పెద్దపల్లి సత్యసాగర్, పాక రాములు, రామస్వామి, సత్తయ్య, రవి, శంకర్, శ్రీనివాసరాజు, శంకర్ రావు, సాంబమూర్తి, కల్లెపల్లి అంజయ్య, జెకె యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ కోడలు లక్ష్మీదేవి, మనువడు అనీష్ నెహ్రూ



కాకినాడ జిల్లా ,జగ్గంపేట, **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విజయం కోసం వారి కోడలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి జ్యోతుల నెహ్రూ మనవడు జ్యోతులనవీన్ లక్ష్మీదేవి దంపతుల తనయుడు నవ యువ నేత జ్యోతుల అనీష్ నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గంలోని అన్ని అమ్మవారి ఆలయాలకు మొక్కుకున్నారు. ఎమ్మెల్యే నెహ్రూ అఖండ విజయం సాధించడంతో లక్ష్మీదేవి ఆదివారం జగ్గంపేట రావులమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని అక్కడ 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి సారే చీర బహుకరించి మొక్కులు చెల్లించుకుని ఆదివారం రోజున గోకవరం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అమ్మవారి ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ మాట్లాడుతూ మనందరి అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రూ అఖండ విజయం సాధించడంతో నియోజకవర్గంలోని అన్ని అమ్మవారి ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటామని అందులో భాగంగా జగ్గంపేటలో ఉన్న రావులమ్మ వారిని దర్శించుకుని సింగరమ్మ చింతలో ఉన్న సింగరమ్మ వారిని దర్శించుకుని ఆదివారం రోజు మొత్తం గోకవరం మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, జీను మణి బాబు, జనపరెడ్డి సుబ్బారావు (బాబు) బదిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, మరి రెడ్డి సిరి, మండపాక అప్పన్న దొర, రాయి సాయి, నలమాటి ఆనంద్, చెలికాని హరిగోపాల్, గెద్దమూరి బాబ్జి, కోనేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు సూర్య రాంబాబుకి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఆర్థిక సాయం



ఎటపాక **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** ఎటపాక మండలం సీనియర్ పాత్రికేయులు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు తండ్రి గురువారం మృతి చెందారు. ఏసుపాక రాంబాబు మిత్రుడు రాచురి చంద్ర శేఖర్ ద్వారా విషయం తెలుసుకొని ఆయన స్థితి గతులు తెలుసుకొని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆదివారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాంబాబు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం రాంబాబు జమాల్ ఖాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




కాకినాడ జిల్లా ,**ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా కాకినాడలో శ్రీ యువసేన 11వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ , పిఠాపురం టిడిపి ఇంచార్జ్ ఎస్వీఎస్ వర్మ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో స్వయంగా తుమ్మలపల్లి రమేష్ రక్తదానం చేయడం జరిగింది, అలాగే రమేష్ ఆచరులు జనసేన కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ శ్రీ యువసేన సతీష్ ఏర్పాటు చేసినటువంటి యువసేన బ్లడ్ బ్యాంకు 11 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా ఈరోజు రక్తదానం చేయడం జరిగిందని అలాగే మా కార్యకర్తలు నాయకులు కూడా రక్త దానం చేశారని, అన్ని దానాల కంటే రక్తదానం ఒక ప్రాణాన్ని నిలబెడుతుందని,అందరూ కూడా రక్తాన్ని దానం చేసి వేరొక ప్రాణాన్ని కాపాడడానికి సహాయ సహకారాలు అందించాలని,గత 30 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నాలుగు సార్లు నేను రక్తదానం చేస్తున్నానని, అందరు కూడా రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, పిఠాపురం టిడిపి ఇంచార్జ్ ఎస్వీఎస్ వర్మ,బాలు సూరంపాలెం,నల్లల శివ, సూరపరెడ్డి నరేష్,రాయి సాయి, గవర సుధాకర్, జట్ల వీరభద్రఇతర కార్యకర్తల పాల్గొన్నారు

## పేద ధనిక చూడనిది కులమత బేధాలు లేనిది, బంధుత్వం కన్నా గొప్పది స్నేహ బంధమే లిచిరకాల మిత్రులతో స్నేహితుల దినోత్సవం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** ప్రపంచ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తన చిరకాల స్నేహితులు సోమవరం గ్రామ మాజీ సర్పంచ్ జంపన వెంకట సీతారామచంద్ర వర్మ, తాళ్లూరు గ్రామ మాజీ సర్పంచ్ పాలచర్ల సత్యనారాయణ, మట్టే సుబ్బారావుల తో కలిసి కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ముందుగా ఒకరినొకరు ఘనంగా సత్కరించుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ పేద ధనిక చూడనిది.. కులమత బేధాలు లేనిది బంధుత్వం కన్నా గొప్పది స్నేహబంధమని జ్యోతుల నెహ్రూ అన్నారు. మా మిత్రుల తో స్నేహం దాదాపు 50 సంవత్సరాలుగా కొనసాగుతుందని ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, గొల్లపల్లి సూరిబాబు, మారిశెట్టి రాధా, మండపాక అప్పన్న దొర పెనగంటి బాబ్జి, సుంకర రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గీద్ద మెథడిస్ట్ చర్చిలో... మస్కా పండుగ..!!



వికారాబాద్ నవాబుపేట. **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల కేంద్రంలోని చిట్టి గీద్ద గ్రామంలో మెథడిస్ట్ చర్చి ఆవరణలో వర్షాకాలం భారీగా పడుతున్న శుభ సందర్భంగా రైతులకు పంటలు బాగా పండాలి అని ప్రభువైన యేసు ప్రజలందరూ ఆదర్శంగా ఉండాలని వారి యొక్క కోరిక మనమందరం ప్రతి సంవత్సరం పంటలు పండిస్తున్నాము కాబట్టి యేసుక్రీస్తు మనకు ఎన్నో ఆశలు నెరవేరుస్తూ పంటలు పండి ప్రజలు ఎల్లవేళల సుఖసంతోషాలతో ఉండాలని ఏసుప్రభుకు కోరిక అని చిట్టిగి ద్ద పాస్టర్ భాస్కర్ మనకందరికీ ఏసు ప్రభు అండ దండాలతో మనమందరం భూమిపైన ఉంటున్నామంటే ఆ ప్రభువైన యేసయ్య ఆశీస్సులతో పంటలు బాగా పడుతున్నాయని అందుకొరమూ ఏసు ప్రభు అయినటువంటి వారికి ఈ యొక్క భాస్కర్ పండగ అంటే ఎంతో అభిమానం అని వారు తెలిపారు. పాస్టర్ ఆశీస్సుల మేరకు గ్రామమంత యేసు ప్రభువును నమ్ముకున్న వారంతా మెథడిస్ట్ చర్చికి హాజరయ్యి ప్రార్ధనలు చేస్తూ ఏసుప్రభును కోరుకుంటూ వారి కోరిక మేరకు ఈ ప్రతి సంవత్సరం మస్కా పండుగ జరుపుకోవాలని పాస్టర్ భాస్కర్ తెలిపారు. సందర్భంగా గ్రామం లోని వారంతా సొంతంగా గ్రామస్తులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎకమామిడి పాస్టర్ జయనందం. పరమయ్య, ఆనందం, దేవయ్య, బక్కని నర్సింలు, అయ్యగాళ్ల దయ నందు, రాజు, శేఖర్, అయ్యగార్ల శేఖర్,చంద్రయ్య, యువకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## శ్రమ దోపిడీకి గురవుతున్నా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు...!

### ఐ కృష్ణ ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు...

రామగుండం **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :**ఆదివారం గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టీయు పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రంలో గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పట్టించుకోలేదని ప్రభుత్వం మారి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఈ ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో గాని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గాని అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ప్రధానంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పట్టించుకోవాలని, ఆ కార్మికుల యొక్క వేతనాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా 22వ.జీవోను గెజిట్ చేయాలని ఆయన కోరారు.రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాల జీవోలను అమలు చేయాల్సిన బాధ్యత ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. వివిధ పరిశ్రమలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని, చట్టబద్ధమైన హక్కులు పొందలేకపోతున్నారని ఆయా యాజమాన్యాలు కార్మికులు ఎన్ని పోరాటాలు చేసిన స్పందించడం లేదన్నారు. గత 2016 లో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని, ఆ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాల పై ఉందన్నారు. ఇప్పటికే సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ఇతర జిల్లాలో ఉన్నటువంటి అనేక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆయా యాజమాన్యాలు ఆ సమస్యలపై స్పందించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎఫ్టీయు నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వాలు, యాజమాన్యాలు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఐ కృష్ణ డిమాండ్ చేశారు. కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉందని కార్మిక వర్గానికి ఐ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఏ వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, సహాయ కార్యదర్శి కోంద్ర మొగిలి, కోశాధికారి డి బుచ్చమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, పి రమేష్, ఎడ్ల రవికుమార్, బి కొమరయ్య, ఎస్ రమేష్, పి వెంకటస్వామి, ఎం కాంతయ్య బి పద్మ, ఎన్ రాజేందర్. పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం జనసైనికులు వరద బాధితులకు 250 దోమతెరలు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి అందజేయడం జరిగింది



బుట్టాయిగూడెం **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం జనసైనికులు ఇటీవలే వచ్చిన పెదవాగు ప్రాజెక్ట్ వరద బాధితులు ఎవరైతే ఉన్నారో మొన్న జరిగిన అకాల వర్షాలు కారణంగా ఏలూరు జిల్లా కుక్కునూరు - వెల్లేరుపాడు మండలాల్లో ముంపుకు గురైన గ్రామస్తులు కొరకు బుట్టాయిగూడెం మండల జనసేన నాయకులు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ని కలిసి ముంపు ప్రజల రక్షణకై 250 దోమ తెరలను ఎమ్మెల్యేకి, ఇంటి వద్ద అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ శివగంగాభవాని జనసేన నాయకులు రవి వర్మ ఫణి రవీంద్ర శ్రీకాంత్ శివాజీ పాల్గొన్నారు...

## రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం...

### -అసెంబ్లీ సమావేశాల్లో అన్ని పార్టీల నాయకులకు ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది...

### -బీఆర్ఎస్ నాయకులకు ఇచ్చిన సమయాన్ని వృధా చేశారు...



**ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ. నిన్నటి వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని పార్టీల నాయకులకు ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని, కానీ బీఆర్ఎస్ నాయకులకు ఇచ్చిన సమయాన్ని వృధా చేశారు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు గత ప్రభుత్వం చేసిన తప్పిదలను కప్పి పుచ్చే ప్రయత్నం బీఆర్ఎస్ నాయకులు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసాను కల్పిస్తూ జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత 35 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. రామగుండం లో నూతన విద్యుత్ కర్మాగారం తో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించానని, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాజ్ ఠాకూర్ తెలిపారు. రామగుండంలో 800 విద్యుత్ ఉత్పత్తి పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తాం, రుణమాఫీ భారత దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమైంది.గత ప్రభుత్వం పాలన 10 సంవత్సరాలలో స్పోర్ట్స్ ను పట్టించుకోకపోవడం తొ స్పోర్ట్స్ రంగా అనేది కంప్లీట్లా కోమాలోకి పోయింది అని ఎమ్మెల్యే అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభజన అధ్యక్షులు పాల్గొన్నారు.

## రైతుల కరెంటు కష్టాలు 24 గంటల్లో తీర్చిన ఎంపీ పుట్ట మహేష్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



టి. నర్సాపూర్ **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం మల్లు కుంట గ్రామంలో రైతులు పడుతున్న కష్టాలు ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి వెంటనే వాళ్ళ సమస్య పరిష్కరించారు పార్లమెంటు సభ్యులకు ధన్యవాదాలు చెప్పిన రైతులు పోలవరం నియోజకవర్గం టీ .నర్సాపురం మండలం మల్లు కుంట గ్రామంలో గత నాలుగు నెలల నుంచి ట్రాన్స్ఫార్మర్ దొంగలు దొంగిలించిన కారణంగా కరెంటు లేక రైతులు అనేక ఇబ్బందులు కష్టాలు పడుతుంటే ఇంతవరకు గత ప్రభుత్వంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయమని రైతుల ఎన్నిసార్లు విన్నవించుకున్న ట్రాన్స్ఫార్మర్లు లేవని రైతులకు మొండి చేయి చూపించిన వైసీపీ ప్రభుత్వం తప్పిదాలను సరిచేస్తూ వచ్చిన నెల రోజుల్లోనే ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టమహేష్ కుమార్ ఆ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటం పట్ల రైతులు హర్షం వివేక వ్యక్తం చేస్తున్నారు. 24 గంటలు ఎప్పుడు పం ఏలూరు పార్లమెంటు సభ్యుల ఆఫీస్ గేటు తెరుచుకునే ఉంటుందని వచ్చి రాగానే చెప్పిన ఎంపీ మాటలు కార్యరూపం దాల్చడం ఆనందం అని ప్రజలు అంటున్నారు. టిడిపి అంటే రైతుల పక్షపాతి ప్రభుత్వం అని మరోసారి రుజువయింది ఏలూరు ఎంపీ ఢిల్లీలో ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో ఏలూరు జిల్లా ఏఈ సాల్మన్ రాజుకి ఫోన్ కాల్ ద్వారా ఆదేశాలు ఇవ్వడం వెంటనే స్పందించినా జంగారెడ్డిగూడెం ఫోన్ చేసి ఆ ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని చెప్పారు.24 గంటల్లో ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం పట్ల ఆ ప్రాంత ప్రజలు రైతులు ఎంపీకి మరియు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అంతా కూడా టిడిపి నాయకులు పిల్లి పోయిన మహేష్ ఆధ్వర్యంలో జరగటం సంతోషంగా ఉందని రైతులు మరోసారి ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట మహేష్ కుమార్ కి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి ధన్యవాదాలు తెలిపారు.

## మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్....



రామగుండం **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** పాలకుర్తి మండలం వెంనూర్, పుట్నూర్ గ్రామాల్లో మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది.అనంతరం మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్లి గారు మాట్లాడుతు. గ్రామాల్లో ప్రతి మహిళ స్వయం ఉపాధి కలిగి ఉండాలి, అందుకోసమే మక్కాన్ సింగ్ సేవ సమితి ద్వారా ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నాం! అదే క్రమంలో ఆదివారం పాలకుర్తి మండలం వెంనూర్, పుట్నూర్ గ్రామాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్వయం ఉపాధి పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సిపిఎం ప్రజసంఘాలు ఆధ్వర్యంలో కేరళ వయనాడ్ వరద బాధితులు కోసం విరాళాలు సేకరణ



రేపల్లె **ఆగస్టు 04 జనం రిపోర్టర్ :** కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ సీఐటీయూ ఇతర ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో రేపల్లె పట్టణంలో షాప్స్ మరియు కార్మికుల పని ప్రదేశాల్లో విరాళాలు సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ కేరళలో వరదల కారణంగా 300 మంది పైగా మరణించినా వయనాడ్ వరదబాధితులను ఆదుకోవాటా నికి ప్రజలు విశాలంగా స్పందిస్తున్నారు.ఇంత భయంకరమైనా విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కె.అశ్విరాథం,కె.రమేష్, జే.ధర్మరాజు,డి. శ్రీనివాస్,వై.నవీన్,ప్రవీణ్ సీఐటీయూ శ్రీ వినాయక సుమో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ నాయకులు ఖాలేషా,అనిల్, రైస్ మిల్లు యూనియన్ మాణిక్యరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు...

## ఉత్పత్తి ముఖ్యం కాదు కార్మికుల ప్రాణాలు ముఖ్యం....
### ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్....



రామగుండం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి ముఖ్యం కాదని కార్మికుల ప్రాణాలు ముఖ్యమని, రక్షణ చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి జిడికె 2వ. ఇంక్లైన్ పిట్ కమిటి జనరల్ బాడీ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ. గత కొన్ని నెలలుగా సింగరేణి లో ప్రమాదాలు జరుగుతున్నాయని, పని స్థలాల్లో సరైన రక్షణ చర్యలు చేపట్టకుండా యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల ప్రమాదాలు జరిగి కార్మికులు తీవ్ర గాయాలతో పాటు మృతి చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజుల క్రితం జిడికె 2వ. ఇంక్లైన్ లో జరిగిన ప్రమాదంలో అండర్ మేనేజర్ భరత్ నిర్లక్ష్యం వల్ల ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని వారు పేర్కొన్నారు. యాజమాన్యం అతని పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. బొగ్గు ఉత్పత్తి లో యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడు నెలలు గడిచినా యాజమాన్యం ఇప్పటి వరకు గెలిచిన ఏఐటియుసి కి గుర్తింపు పత్రం ఇవ్వక పోవటంతో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు జరిగె జేసిసి, స్ట్రక్చర్ సమావేశాలు జరగడం లేదని వారు తెలిపారు. అదేవిధంగా సింగరేణి లో 190/240 మస్టర్ లు పూర్తి చేసిన బదిలి వర్కర్స్ కు జనరల్ మజ్దూర్ గా అప్గ్రేడ్ చేయాలని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కి వచ్చిన లాభాల్లో 35 శాతం వాటా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా గత కొన్ని నెలల క్రితం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించిన సిబ్బంది కి మస్టర్ ఇవ్వాలని వారు కోరారు. జిడికె 2వ ఇంక్లైన్ లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిడికె 2వ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ పర్లపెల్లి రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, మిట్ట శంకర్, పొన్నాల వెంకటయ్య, గుడాల శ్రీదర్, కొత్త రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులు వాస్తవాలను మాత్రమే ప్రజలకు తెలపాలి.
### - రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ




రేపల్లె ఆగస్టు 04 జనం రిపోర్టర్ : పత్రికా ప్రతినిధులు(ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్) సమాజంలో జరిగే వాస్తవాలను మాత్రమే ప్రజలకు తెలియజేయాలని, అలా కాక వాటిని వక్రీకరించి ప్రజలకు తెలియపరచడం చట్ట విరుద్ధమని రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.ఆదివారం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా పై వేమూరు నియోజకవర్గం యువజన శ్రామిక రైతు పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక బాబు చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల వారిరువురూ చర్చా వేదిక ఏర్పాటు చేసి చర్చించేందుకు శనివారం సమాయ త్తమయ్యారన్నారు.ఈ నేపథ్యంలో పోలీస్ 30 యాక్ట్ ను అమలు జరిపి చర్చా వేదికకు అనుమతి నిరాకరించి గ్రామంలోని పలు ప్రాంతాల్లో పోలీస్ పి కెట్లు ఏర్పాటు చేశామన్నారు.ఈ సందర్భంగా కొంతమంది పత్రిక ప్రతినిధి వాస్తవాన్ని వక్రీకరించి మరో రకంగా వార్త వ్రాయడం జరిగిందన్నారు. మరికొందరు పత్రికా ప్రతినిధులు దీనికి సంబంధించిన విషయాలను భట్టిప్రోలు ఎస్సైని వివరణ కోరడం జరిగిందని వారు రాసినది సహేతుకంగానే ఉన్నదని డీఎస్పీ తెలిపారు.దీనిపై వక్రీకరించి వ్రాసిన పత్రిక ప్రతినిధి సరైన వివరణ తిరిగి వ్రాయాలని,లే నిపక్షంలో ఆపత్రిక ప్రతినిధిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో చుండూరు సిఐ సిహెచ్ శ్రీనివాసరావు, భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా గనవేని మల్లేష్ యాదవ్



మల్లాపూర్, ఆగస్టు 04 జనం రిపోర్టర్ :తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామాజిక సేవకుడు యువతకు స్ఫూర్తి ప్రదాత జాతీయ నంది అవార్డు గ్రహిత, లైఫ్ టైం అచీవ్మెంట్ నేషనల్ అవార్డు గ్రహిత గనవేని మల్లేష్ యాదవ్ నియామకం అయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు


తెలుగు వెలుగు సాహితీ వేదిక
(స్వచ్ఛంద సేవా సంస్థ)
నియామక పత్రము

మల్లేష్ యాదవ్ ని ఆ సంస్థ యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ అప్పగించిన బాధ్యతలను చిత్త శుద్ధితో అంకిత బావంతో సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంస్థని రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు పాటు పడతానని అన్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించిన సంస్థ జాతీయ చైర్మన్ బ్రహ్మశ్రీ ఫ్లోజ్ రాజ్ కుమార్ కి, జాతీయ అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ కి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావు కి మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియ చేశారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "రెండువేల మందికి అన్నదానం"



వి.ఆర్.పురం, ఆగస్టు 04 జనం రిపోర్టర్ : సమరసత సేవా ఫౌండేషన్ వి ఆర్ పురం మండల కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు సుమారు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం చేశామని సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ సవలం రాజేంద్రప్రసాద్ ధర్మ ప్రచార ముత్యాల శ్రీరామకృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల పరిధి లోని చింతరేగుపల్లి గ్రామంలో వరద బాధితులకు సుమారు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారమన్నారు, ఈ మహా అన్నదాన చత్తీస్గడ్ రాష్ట్రం కుంట గ్రామానికి చెందిన పరిమి లక్ష్మి గోపాలకృష్ణ నాయుడు దంపతులు ఈ సహకారం అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై వైఖరేంటి?



హైదరాబాద్, : తెలంగాణలో గాడితప్పిన శాంతిభద్రతలపై చర్చతో ఇటు శాసనసభ, అటు శాసన మండలి దద్దరిల్లిపోయాయి.

లైంగికదాడులు, మహిళల భద్రతపై ఎమ్మెల్యేల ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో గాడితప్పిన శాంతిభద్రతలపై చర్చతో ఇటు శాసనసభ, అటు శాసన మండలి దద్దరిల్లిపోయాయి. 9రోజులపాటు జరిగిన సమావేశాల్లో రెండు రోజుల పాటు ఈ అంశంపై ఉభయసభల్లో హాట్హాట్ చర్చ జరిగింది. పదేండ్లలో ఒక్కటంటే ఒక్క అవాంఛనీయ ఘటన జరగలేదని, కేవలం ఆరు నెలల్లోనే శాంతి భద్రతలు అదుపుతప్పి నేరాలు పెరిగిపోయాయని విపక్షాలు మండిపడ్డాయి. శాంతిభద్రతలపై చర్చకు పట్టుబట్టడంతో తగిన చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ పెద్దలు చెప్పారు తప్ప ఆరునెలల్లో జరిగిన హత్యలెన్ని? లైంగికదాడులెన్ని? దోపిడీల, దొంగతనాలెన్ని? వైట్ కాలర్ మోసాలు ఎన్ని? ఎస్సీ, ఎస్టీలపై జరిగిన నేరాలెన్ని? అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకున్నారనే విషయాలను సవివరంగా సభ్యులకు తెలియజెప్పలేదు. ఆర్నెళ్ల నుంచి రోజూ రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నాయని, ఒక్కోరోజు నాలుగైదు లైంగికదాడి కేసులు నమోదయ్యాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయా? అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని నిలదీశారు. రాత్రి పదిగంటలైతే హైదరాబాద్లో పోలీసు రాజ్యం నడుస్తున్నదని, రోడ్డున వెళ్లేవారిని సైతం ఇష్టారీతిన కొడుతున్నారని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభలో డిమాండ్ చేశారు. ఇంతకు ముందే ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కొత్త క్రిమినల్ చట్టాల్లోని పలునిబంధలు, సెక్షన్లు ప్రజల హకులు, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాల గడ్డ అయిన తెలంగాణలో ధర్నాలు చేసుకునేందుకు కూడా ఎన్నో అడ్డంకులు ఉన్నాయని తెలిపారు. కొత్త చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం నేరమని, ఇది అత్యంత దురదృష్టకరమని పేరొన్నారు. ప్రజల హకుల కోసం పోరాటం చేసే పౌరులకు ప్రమాదకారిగా మారుతుందని చెప్పారు. గతంలో ఉన్న 15 రోజుల పోలీసు కస్టడీ ఇప్పుడు 90 రోజులకు పెంచారని, ఆగడువులో ఎన్ని సార్లయినా కస్టడీలోకి తీసుకునే అవకాశం కల్పిస్తున్నదని, తద్వారా నిందితుడికి న్యాయస్థానం బెయి ల్ మంజూరు చేసినా పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశముంటుందని తెలిపారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కొత్త క్రిమినల్ చట్టాలపై సమీక్ష చేసి సవరణలు ప్రతిపాదించాయని, తెలంగాణ ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి శ్రీధర్ చెప్పారు.

# భూమి మీదకు తెస్తే మానవాళికి పెద్ద సంపద

**రూ. కోట్ల విలువైన బంగారం, ప్లాటినం నిక్షేపాలు**
**గ్రహ శకలంలో కనుగొన్న నాసా శాస్త్రవేత్తలు**
**అంత సులభం కాదంటున్న శాస్త్రవేత్తలు**



న్యూఢిల్లీ: నాసా ఇప్పుడు అంతరిక్షంలో ఒక అద్భుత నిధిని కనుగొంది. వందల కోట్ల రూపాయల విలువైన బంగారం, ప్లాటినం, ఇతర విలువైన లోహాలను అన్వేషించింది. 1852లో అన్నీబలే డి గాస్పరిస్ కనుగొన్న గ్రహశకలం16 సైకిపై 140 మైళ్ల వ్యాస పరిధిలో బంగారం, నిఖిల్, ప్లాటినం లోహాలు ఉన్నట్టు కనుగొన్నారు. అంగారక, గురు గ్రహాల మధ్య ఉన్న ఈ గ్రహ శకలంలో 100000 డాలర్ల క్వాడ్రిలియన్ విలువైన లోహాలు ఉన్నట్టు నాసా తెలిపింది. ఈ విషయం శాస్త్రవేత్తలు, అంతరిక్ష ఔత్సాహికులను ఆశ్చర్యపరిచింది. అయితే వీటిని వెలికితీయడానికి పలు ఆర్థిక, సాంకేతిక సవాళ్లు ఎదురవుతాయని పేర్కొంటున్నది. 2029 నాటికి ఆస్టరాయిడ్లను చేరుకునే లక్ష్యంతో నాసా సైకి మిషన్ను 2023 అక్టోబర్ 13న ప్రారంభించింది. తన పరిశోధనలో భాగంగా గ్రహశకలం 16 సైకిపై అపారంగా బంగారం, ప్లాటినం, నిఖిల్ వంటి ఖరీదైన లోహాలు ఉన్నట్టు నాసా నిర్ధారించింది. అవి తవ్వి భూమి మీదకు తేగలిగితే ప్రపంచ దేశాల స్థితిగతులే మారిపోతాయని పేర్కొంటున్నది.

**ఖనిజాల తవ్వకం అంత సులభమా?**

ప్రస్తుత అంతరిక్ష మైనింగ్ సాంకేతికత ఇంకా శైశవ దశలోనే ఉంది. తక్కువ గురుత్వాకర్షణ, అధిక రేడియేషన్ ఉండే ఈ లఘుగ్రహంలో కార్యకలాపాలు నిర్వహించగల పరికరాలు అవసరమవుతాయి. అంతేకాకుండా భూమికి, గ్రహశకలం మధ్య కమ్యూనికేషన్లో ఏర్పడే ఆలస్యం వల్ల అవి స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందని సెంట్రల్ ఫ్లోరిడా యూనివర్సిటీ గ్రహ భౌతిక శాస్త్రవేత్త ఫిలిప్ మెట్జ్గర్ తెలిపారు. గ్రహాలపై ఖనిజాల తవ్వకం అతి ఖరీదైన వ్యవహారం. వాటిపై తవ్వకాలు జరపడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చుకోవడానికి చాలా వ్యయం అవుతుంది. అయితే వీటిపై తవ్వకాలకు నిధులు సమకూర్చడానికి ప్రైవేట్ కంపెనీలు ముందుకొస్తున్నా, ముఖ్యమైన వనరులు ఇంకా అవసరమవుతాయి.

**ఆ వనరులు భూమి మీదకు తెస్తే అస్థిరతేనా?**

అక్కడి నుంచి తెచ్చే ఈ లోహాలు ప్రపంచ మార్కెట్లోకి భారీ మొత్తంలో ప్రవేశపెడితే బులియన్, మెటల్ మార్కెట్లు ఒక్కసారిగా క్రాష్ అవుతాయి. వాటి విలువ నాటకీయంగా తగ్గిపోతుంది. రూ.60 వేలు ఉన్న బంగారం ధర 600కు పడిపోవచ్చు. దీనంతటికీ డిమాండ్-సప్లయి సూత్రం వర్తిస్తుంది. ఇప్పుడు బంగారం సప్లయి తక్కువగా ఉంది కాబట్టి డిమాండ్ పెరిగి దాని ధర ఎక్కువగా ఉంది. అదే డిమాండ్ లేకపోతే, మార్కెట్లో కావాల్సినంత దొరికితే అది కూడా ఏ స్టీల్ లోహం ధరకో సమానంగా పడిపోతుంది. దీని కారణంగా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల ఆర్థిక వ్యవస్థల్లో తీవ్ర కుదుపులు సంభవిస్తాయి. వాటి ప్రభావం పలు పరిశ్రమలు, రంగాలపై తీవ్రంగా పడుతుంది. పౌరుల వద్ద ఉన్న ఆస్తుల విలువ తగ్గిపోతుంది.

## నేడు తాండూర్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్మంత్రులు రాక ప్రారంభోత్సవాలు..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 04 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లాలోని తాండూర్ కు నేడు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రులు రానున్నారు. నియోజకవర్గంలోని తాండూర్ పెద్దముల్, యాలాల్,బషీరాబాద్ మండలాల్లో చేపట్టనున్న పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నారు.. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల పర్యటన కొనసాగుతుంది.తాండూర్ పట్టణంలో గొల్ల చెరువు వద్ద బాక్స్ డ్రైన్ చంగేస్పూర్ రోడ్ సెంట్రల్ లైటింగ్ను కు శంకుస్థాపన. గ్రీన్ సిటీ సమీపంలో మహబూబ్నగర్. చించోలి రోడ్డు పనులకు శంకుస్థాపన బ్రిడ్జి పనులకు శంకుస్థాపన. అమృత్ 2.0 కింద నీటి సరఫరా అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా తాండూర్ మండలం జిన్గుర్తిలో విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభం. చంద్రవంశ, కొత్త సబ్స్టేషన్ పెద్దముల్ మండలంలో కందనెల్లి, యాలాల్ మండలం జుంటుపల్లి లో ఏర్పాటు చేసే సబ్స్టేషన్ ల కు శంకుస్థాపన చేయనున్నారు. బషీరాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కరణ్ కోట. బషీరాబాద్ డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. తాండూరులో జరుగుతున్న స్పీకర్ మంత్రుల పర్యటన నాయకులు కార్యకర్తలు అందరూ జయప్రదం చేయాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## చెక్కులను లబ్దిదారులకు అందించిన మంత్రి డాక్టర్ సీతక్క



గోవిందరావుపేటఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఆదివారం రోజు గోవిందరావుపేట మండల కేంద్రములో మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా అధికారులు పని చేయాలని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన కొద్ది కాలం లో ఎన్నికల సమయములో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార లోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని మహిళా లకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## చిట్టి గీద్ద మెథడిస్ట్ చర్చిలో... మస్కా పండుగ..!!



వికారాబాద్ ఆగస్టు 04 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల కేంద్రంలోని చిట్టి గీద్ద గ్రామంలో మెథడిస్ట్ చర్చి ఆవరణలో వర్షాకాలం భారీగా పడుతున్న శుభ సందర్భంగా రైతులకు పంటలు బాగా పండాలి అని ప్రభువైన యేసు ప్రజలందరూ ఆదర్శంగా ఉండాలని వారి యొక్క కోరిక మనమందరం ప్రతి సంవత్సరం పంటలు పండిస్తున్నాము కాబట్టి యేసుక్రీస్తు మనకు ఎన్నో ఆశలు నెరవేరుస్తూ పంటలు పండి ప్రజలు ఎల్లవేళల సుఖసంతోషాలతో ఉండాలని ఏసుప్రభుకు కోరిక అని చిట్టిగి ద్ద పాస్టర్ భాస్కర్ మనకందరికీ ఏసు ప్రభు అండ దండాలతో మనమందరం భూమిపైన ఉంటున్నామంటే ఆ ప్రభువైన యేసయ్య ఆశీస్సులతో పంటలు బాగా పడుతున్నాయని అందుకొరమూ ఏసు ప్రభు అయినటువంటి వారికి ఈ యొక్క భాస్కర్ పండగ అంటే ఎంతో అభిమానం అని వారు తెలిపారు. పాస్టర్ ఆశీస్సుల మేరకు గ్రామమంత యేసు ప్రభువును నమ్ముకున్న వారంతా మెథడిస్ట్ చర్చికి హాజరయ్యి ప్రార్థనలు చేస్తూ ఏసుప్రభును కోరుకుంటూ వారి కోరిక మేరకు ఈ ప్రతి సంవత్సరం మస్కా పండుగ జరుపుకోవాలని పాస్టర్ భాస్కర్ తెలిపారు. సందర్భంగా గ్రామం లోని వారంతా సొంతంగా గ్రామస్తులంతా కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎకమామిడి పాస్టర్ జయనందం. పరమయ్య, ఆనందం, దేవయ్య, బక్కని నర్సింలు, అయ్యగాళ్ళ దయ నందు, రాజు, శేఖర్, అయ్యగార్ల శేఖర్,చంద్రయ్య, యువకుల ,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు జన్మదిన వేడుకలు జరిగాయి



కొయ్యలగూడెం ఆగస్టు 04 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు జన్మదిన వేడుకలు పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు కేక్ కటింగ్ చేసిన బొరగం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుండి తెలుగుదేశం పార్టీ కొయ్యలగూడెం మండల ప్రధాన కార్యదర్శిగా ప్రజలకు సేవ చేస్తూ పార్టీకి కట్టుబడి ఎంతోమందికి కష్టమొస్తే సహాయం చేస్తూ ముందుకు సాగుతున్న బొబ్బర చిన్న రాజు రానున్న రోజుల్లో ఇంకా మంచి పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా బొరగం శ్రీనువాసు అడుగుజాడల్లో నడుస్తూ ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి నేనున్నాను అంటూ ముందుకు వచ్చే వ్యక్తి బొబ్బర చినరాజు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గుబ్బ రాంబాబు, కొయ్యలగూడెం గ్రామ ప్రజలు తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు




బ్రిటన్లో హింసాత్మకంగా మారిన నిరసనలు, 90 మంది అరెస్ట్

## లూటీకి గురైన చెప్పుల దుకాణం బయట కాలుతున్న వస్తువులు

బ్రిటన్లోని పట్టణ ప్రాంతాలు, నగరాల్లో ఫార్ - రైట్ గ్రూపులు శనివారం నిర్వహించిన నిరసన ప్రదర్శనలు అల్లర్లకు దారితీశాయి. దీంతో పోలీసులు సుమారు 90 మందిని అరెస్ట్ చేశారు. హల్, లివర్పూల్, బ్రిస్టల్, మాంచెస్టర్, స్టోక్-ఆన్-ట్రెంట్, బ్లాక్పూల్, బెల్ఫాస్ట్ వంటి నగరాల్లో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయి. మిస్సైల్స్ను విసరడం, దుకాణాలను లూటీ చేయడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో పోలీసులపైనా దాడులు జరిగాయి. మిగిలిన చోట్ల చిన్నచిన్న ప్రదర్శనలు మినహా పరిస్థితి అదుపులోనే ఉంది. "ద్వేషాన్ని చిమ్మేందుకు" యత్నిస్తున్న తీవ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఫుల్ సపోర్ట్ ఇస్తామని ప్రధాన మంత్రి సర్ కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. మెర్సీసైడ్లోని సౌత్పోర్ట్లో సోమవారం జరిగిన టేలర్ స్విఫ్ట్ థీమ్డ్ డ్యాన్స్ పార్టీలో ముగ్గురు యువతుల హత్య తర్వాత యూకే నగరాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి నిరసనకారులు లివర్పూల్లో పోలీసుల పైకి రాళ్లు, సీసాలు విసిరేశారు. కుర్చీ విసరడంతో ఒక అధికారి తలకు తగిలింది. మరొకరు ఆయన బైక్ను తన్నుతూ కిందపడేశారు. ఇస్లామోఫోబిక్ నినాదాలు చేస్తున్న సుమారు వెయ్యి మంది వలస వ్యతిరేక నిరసనకారులతో వారికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నవారు తలపడ్డారు. వందల మంది ఫాసిస్ట్ వ్యతిరేక నిరసనకారులు మధ్యాహ్న భోజన సమయంలో లివర్పూల్లోని లైమ్ స్ట్రీట్ స్టేషన్ దగ్గర గుమిగూడారు. అందరికీ సహనం, ఐక్యత అవసరమని వారు పిలుపునిచ్చారు. "శరణార్థులకు స్వాగతం, కానీ నాజీ సంతతి.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలి" అంటూ నినదించారు. రెండు వర్గాలు ఒకరితో ఒకరు తలపడకుండా వారిని వేరు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పకుండా అదనపు బలగాలను రప్పించారు. ఆదివారం తెల్లవారుజాము వరకు ఈ ఆందోళనలు కొనసాగాయి, పోలీసు అధికారులపైకి కొందరు నిరసనకారులు టపాసులు విసిరేశారు. నగరంలోని వాల్టన్ ప్రాంతంలో ఒక లైబ్రరీకి నిప్పు పెట్టారు. ఆ మంటలను ఆర్పకుండా అగ్నిమాపక సిబ్బందిని అడ్డుకునేందుకు అల్లరిమూకలు ప్రయత్నించాయని మెర్సీసైడ్ పోలీసులు తెలిపారు.

దుకాణాలు కాలిపోయాయని వారు చెప్పారు.

"శాంతిభద్రతలకు తీవ్రవిఘాతం"గా దీనిని వారు అభివర్ణించారు. ఈ హింసలో చాలామంది అధికారులు గాయపడ్డారని, వారిలో ఇద్దరిని ఆస్పత్రికి తరలించినట్లు బలగాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో 23 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. "మెర్సీసైడ్లో అశాంతి, హింస, విధ్వంసానికి చోటు లేదు" అని అసిస్టెంట్ చీఫ్ కానిస్టేబుల్ జెన్నీ సిమ్స్ అన్నారు. అంతకుముందు శనివారం జరిగిన మంత్రుల సమావేశంలో సర్ కీర్ స్టార్మర్ ప్రతినిధి మాట్లాడుతూ, "భావప్రకటన స్వేచ్ఛ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం రెండూ వేర్వేరు విషయాలు" అని ప్రధాన మంత్రి చెప్పారని అన్నారు. ''ఇక్కడ ఎలాంటి హింసకూ తావులేదని, నగర వీధులు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం పోలీసులకు పూర్తి మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు" అని ఆయన తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించిన వారు ఎవరైనా జైలు శిక్ష, ప్రయాణాలపై నిషేధంతో పాటు ఇతర శిక్షలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని శనివారం హోం మంత్రి కూడా హెచ్చరించారు. అందుకు అవసరమైనన్ని జైళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. "నేరపూరిత హింస, అశాంతికి బ్రిటన్ వీధుల్లో చోటులేదు" అని హోం మంత్రి ఇవెట్ కూపర్ అన్నారు. బ్రిస్టల్లో నిరసనకారులు, వారికి వ్యతిరేక ఆందోళనకారుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. వారిలో ఒక సమూహం 'రూల్ బ్రిటానియా', ''ఇంగ్లండ్, 'టిల్ ఐ డై", ''వుయ్ వాంట్ అవర్ కంట్రీ బ్యాక్" అంటూ పాడడం వినిపించింది. యాంటీ రేసిజం గ్రూప్పై బీర్ డబ్బాలు విసిరేశారు, వారి ప్రత్యర్థి నిరసనారులపై అధికారులు లాఠీచార్జి చేశారు. నగరంలో 14 మందిని అరెస్టు చేసినట్లు ఎవాన్ అండ్ సోమర్సెట్ పోలీసులు చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని అరెస్టులు ఉంటాయని చీఫ్ ఇన్స్పెక్టర్ విక్స్ హేవార్డ్ మెలెన్ భావిస్తున్నారు. మాంచెస్టర్లో పోలీసులతో ఘర్షణలు జరిగాయి, అక్కడ ఇద్దరిని అరెస్టు చేశారు.

# బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయండి.. మంత్రి కోమటిరెడ్డి సంచలన ఆదేశాలు



నల్గొండ జిల్లా: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీరు సంచలనంగా మారింది. బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేకుండా ఆఫీస్‌ను నిర్మించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి.. తాను గతంలోనే అధికారులకు ఈ విషయంపై ఆదేశాలిచ్చాను కదా వ్యాఖ్యానించారు. "నేను అమెరికాకు వెళ్తున్నా.. ఆగస్టు 11న తిరిగి వస్తాను.. వచ్చేలోపు అనుమతి లేని ఆ పార్టీ కార్యాలయాన్ని కూల్చివేయాలి.. లేకపోతే అధికారులపై యాక్షన్ తీసుకుంటా అంటూ హుకుం జారీ చేశారు. మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు నల్గొండ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి.

# అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు



అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటినీ పరిష్కరించడమే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణం అయినా అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైసీపీ కారణంగా ప్రతీ మండలంలోనూ ఓ భూ కుంభకోణం వెలుగు చూస్తోందని వెల్లడించారు. కొన్ని రికార్డులను కూడా తారు మారు చేశారని ఆరోపించారు చంద్రబాబు. రీ సర్వే అస్తవ్యస్థంగా జరగడం వల్లనే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతీ జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ అన్నారు. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతామని తెలిపారు సీఎం చంద్రబాబు. రెవెన్యూ శాఖలను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారిగా విభజించి పరిష్కరిస్తామని తెలిపారు.

# ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి
# ఆర్థికవేత్తల సదస్సులో ప్రధాని మోదీ



ఢిల్లీ: ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి చేస్తోందని.. మన దేశంలో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం ఢిల్లీలోని అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో 75 దేశాల ప్రతినిధులు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చహౌన్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్కరణల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నట్టు ప్రధాని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక విధానానికి వ్యవసాయమే కేంద్రం అని మిల్లెట్‌లు, పాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో సుస్థిర వ్యవసాయంపై పెద్దఎత్తున దృష్టి సారించామని ప్రధాని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వం కొత్త వాతావరణాన్ని తట్టుకోగల వెయ్యి 900 రకాల పంటలను అందించిందని చెప్పారు. భారతదేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తోందని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద, ఒక్క క్లిక్‌తో పది కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీ చేస్తున్నామని ప్రధాని వివరించారు.ు

# మోహన్ లాల్ నిజంగానే రియల్ హీరో..
# ఏం చేశారో తెలిస్తే మీరూ ఇదే అంటారు..!



హీరో అంటే సినిమాల్లో కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తారు. అలాంటిది నిజ జీవితంలో రియల్ హీరో అనిపించుకున్నారు కేరళ నటుడు మోహన్‌లాల్. ప్రస్తుతం సోషల్ మీడియాలో మోహన్‌లాల్‌పై ఇలాంటి ప్రశంసలే కురుస్తున్నాయి. ఇంతకీ ఆయన ఏం చేశారనేగా మీ సందేహం. అయితే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వయనాడ్‌లో వరద బీభత్సం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ప్రకృతి వైపరీత్యాన్ని కొండ చెరియలు విరిగిపడ్డాయి, ఇళ్లు, చెట్లు నేల మట్టాయి. వేలాది మంది సర్వస్వం కోల్పోయారు. దీంతో వీరిని అండగా నిలిచేందుకు ఆర్మీ రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆర్మీతో కలిసి రెస్క్యూ ఆపరేషన్‌లో భాగమయ్యారు హీరో మోహన్‌లాల్. స్వయంగా గ్రౌండ్‌లోకి దిగి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇప్పటికే సీఎం సహాయ నిధికి రూ. 25 లక్షల విరాళం అందించిన మోహన్‌లాల్, తాజాగా స్వయంగా రంగంలోకి దిగారు. కోజికోడ్ నుంచి రోడ్డుమార్గంలో వయనాడ్‌కి వచ్చిన మోహన్‌లాల్ ఆర్మీ బేస్ క్యాంప్‌లో సైనికులను కలిశారు. ఆ తర్వాత ఆర్మీతో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాత్కాలిక బ్రిడ్జ్‌ల నిర్మాణం, బాధితులకు సహాయం చేయడంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ.. దేశంలో జరిగిన ఘోర విపత్తుల్లో వయనాడ్ విధ్వంసం ఒకటన్నారు. సంఘటన స్థలానికి వచ్చి చూస్తే ఏ స్థాయిలో నష్టం జరిగిందో అర్థమైందన్నారు. మోహన్ లాల్ స్వయంగా రంగంలోకి దిగి వరదా బాధితులకు అండగా నిలవడంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిజంగానే మోహన్ లాల్ రియల్ హీరో అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# కోల్‌కతా ఎయిర్‌పోర్టును ముంచెత్తిన వరదలు..
## నీళ్లలో విమానాలు



కోల్‌కతాను భారీ వరదలు ముంచెత్తాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో ఎయిర్‌పోర్టులోకి నీళ్లు ప్రవేశించాయి. దీంతో భారీ ఎత్తున విమానాశ్రయంలో నీళ్లు నిలిచిపోయాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అల్పపీడనం కారణంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇంటర్నేషనల్ విమానాశ్రయాన్ని వరద ముంచెత్తింది. ఎయిర్‌పోర్టులో నీళ్లు నిలిచినా కూడా విమాన సర్వీసులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఫుటేజీలో రన్‌వే,టాక్సీవేలు రెండూ జలమయమయ్యాయి. కోల్‌కతా దాని పరిసర ప్రాంతాలైన హౌరా, సాల్ట్ లేక్ మరియు బరాక్‌పూర్‌లో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. అల్పపీడనం కాస్తా తీవ్ర అల్పపీడనంగా మారింది. వాతావరణ శాఖ రిపోర్టు ప్రకారం.. ఈ అల్పపీడనం ప్రస్తుతం బీహార్.. ఉత్తరప్రదేశ్ వైపు వెళ్తోంది. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ జిల్లాలపై ఈ ప్రభావం కనిపించనుంది. దీంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. హౌరా, పశ్చిమ్ బర్ధమాన్, బీర్భూమ్, పుర్బా బర్ధమాన్, హుగ్లీ, నదియా, ఉత్తర, దక్షిణ 24 పరగణాలతో సహా దక్షిణాది జిల్లాల్లో రానున్న 12 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ కోల్‌కతాలోని కొన్ని ప్రాంతాల్లో చీలమండల లోతు నీరు ఉంది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి నగరంలోని కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ శుక్రవారం కోల్‌కతాలో గరిష్ట ఉష్ణోగ్రత 30.1 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఇది సాధారణ ఉష్ణోగ్రత కంటే 2.4 డిగ్రీలు తక్కువగా నమోదైంది. అత్యల్ప ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. సాధారణ స్థాయి కంటే 0.6 డిగ్రీలు తక్కువగా నమోదైంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు హెచ్చరికలు జారీ చేసింది. కోల్‌కతా సహా పశ్చిమ బెంగాల్‌లోని గంగానది జిల్లాల్లో 11 సెంటీమీటర్ల వరకు భారీ వర్షం కురుస్తుందని 'ఎల్లో' అలర్ట్ ప్రకటించింది. పురులియా, ముర్షిదాబాద్, మాల్దా, కూచ్‌బెహార్, జల్‌పైగురి, డార్జిలింగ్, కాలింపాంగ్ జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. అలీపుర్‌దూర్ జిల్లా 'రెడ్' అలర్ట్‌ను ప్రకటించింది. 20 సెం.మీ వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# పారదర్శకతే సరైన మార్గం




యాదృచ్ఛికమే కావొచ్చుగానీ... జాతీయ స్థాయి పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు వరసపెట్టి లీక్ అవుతున్న తరుణంలోనే ట్రెయినీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ ఎంపిక వ్యవహారం బద్దలై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)పై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిగా పనిచేసి నాలుగేళ్ల క్రితం రిటైరైన ప్రీతి సుదాన్‌కు సంస్థ సారథ్యం అప్పగించారు. ఆమె యూపీఎస్సీని చక్కదిద్దుతారన్న నమ్మకం అందరిలోవుంది. సాధారణంగా ప్రశ్నపత్రాల లీక్ ఉదంతాలు చోటుచేసుకున్నప్పుడల్లా యూపీఎస్సీని అందరూ ఉదాహరణగా చూపేవారు. దాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికేవారు. అలాగని యూసీఎస్సీపై అడపా దడపా ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా అంగవైకల్యం ఉన్నట్టు చూపటం, తప్పుడు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దాఖలుచేయటం వంటి మార్గాల్లో అనర్హులు సివిల్ సర్వీసులకు ఎంపికవు తున్నారన్న ఆరోపణలు అధికం. ఫలితాల ప్రకటనలో ఎడతెగని జాప్యం సరేసరి. అయితే వీటికిసంతృప్తికరమైన సంజాయిషీలు రాలేదు. పరీక్ష నిర్వహణ మాటెలావున్నా ధ్రువీకరణ పత్రాల తనిఖీకి ఆ సంస్థ పకడ్బందీ విధానాలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో క్రమంలో పొరపాట్లు చోటుచేసుకునే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. వెనువెంటనే ఆరా తీసి సరిదిద్దుకుంటే అవి పునరావృతమయ్యే అవకాశాలు ఉండవు. విమర్శలు, ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ తక్షణం స్పందించే లక్షణం ఉండాలంటే జవాబుదారీతనం, పారదర్శకత తప్పని సరి. అవి లోపించాయన్నదే యూపీఎస్సీపై ప్రధాన ఫిర్యాదు. ఒకపక్క అభ్యర్థులకు నైతిక విలువల గురించి ప్రశ్నపత్రం ఇస్తూ అలాంటి విలువలు సంస్థలో కిందినుంచి పైవరకూ ఉండటంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని గుర్తించకపోతే అంతిమంగా న ష్టం కలిగేది సంస్థకే. పూజ గురించిన వివాదాలు సామాజిక మాధ్యమాల్లో బయటికొచ్చాక ఇప్పటికే సర్వీసులో చేరిన కొందరిపై ఆరోపణలు వెల్లు వెత్తాయి. కాళ్లకు సంబంధించి అంగ వైకల్యం ఉన్నట్టు చూపి ఉద్యోగం పొందారంటూ ఒక అధికారి వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన నిక్షేపంగా ఉండటమేగాక సైక్లింగ్, రన్నింగ్ చేస్తున్నట్టు కనబడుతోంది. ఆయన నిజంగానే అలాంటి తప్పుడు పత్రంతో చేరారా లేక ఆ అధికారిపై బురద జల్లారా అనేది తెలియదు. తక్షణం స్పందించే విధానం రూపొందించుకుంటే తప్పుడు ఆరోపణలు చేసినవారిపై చర్య తీసుకునే వీలుంటుంది. లేదా సంబంధిత అధికారినుంచి సంజాయిషీ కోరే అవ కాశం ఉంటుంది. రెండూ లేకపోతే ఎవరికి తోచినవిధంగా వారు అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది. యూపీఎస్సీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మనోజ్ సోనీ రాజీనామా ఉదంతంలో కూడా సక్రమంగా వ్యవహరించలేదు. నిరుడు మే 16న చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోనీ అయిదేళ్ల కాల వ్యవధికి చాలా చాలా ముందే ఎందుకు తప్పుకున్నారు? చూసేవారికి స్పష్టంగా పూజ ఎంపిక వ్యవహారం తక్షణ కారణంగా కనబడుతుంది. కానీ ఆ సంస్థ అదేం కాదంటోంది. 'వ్యక్తిగత కారణాలే' అని సంజాయిషీ ఇస్తోంది. అటు కేంద్రం సైతం ఏమీ మాట్లాడదు. దీనివల్ల ప్రజల్లో అనుమా నాలు తలెత్తితే... మొత్తంగా అది సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయదా? అభ్యర్థులు తాము బాగా రాసినా అక్కడేదో జరిగిందన్న అపోహలుపడే పరిస్థితి తలెత్తదా అసలు ఇలాంటివి జరుగుతున్నాయన్న నమ్మకాలు బలపడితే అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకూ, ఆ తర్వాత ఇంటర్వ్యూలకూ హాజరు కాగలరా? నూతన సారథి ఈ అంశాలపై ఆలోచన చేయాలి. పూజ ఉదంతంలో కోల్పోయిన విశ్వసనీయతను పెంపొందించుకోవటానికి ఏమేం చర్యలు అవసరమన్న పరిశీలన చేయాలి. అభ్యర్థుల మదింపు విషయంలో అనుసరించే విధానాల గురించి... ముఖ్యంగా వారి జవాబుపత్రాల దిద్దుబాటుకూ, ఆ తర్వాత జరిగే ఇంటర్వ్యూలో అభ్యర్థులిచ్చే జవాబుల ద్వారా వారి శక్తియుక్తు లనూ, సామర్థ్యాన్ని నిర్ధారించే పద్ధతులకూ ఎలాంటి ప్రమాణాలు పాటిస్తారో తెలపాలి. చదువుల్లో, సమస్యలను విశ్లేషించే సామర్థ్యంలో మెరికల్లా ఉండటం, సమాజంలో అపరిష్కృతంగా మిగిలిపోతున్న అంశాల విషయంలో ఏదో ఒకటి చేయాలన్న తపన, తాపత్రయంఉండటం, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించటం సివిల్ సర్వీసుల అభ్యర్థులకు అవసరమని చాలా మంది చెబుతారు. నిజానికి ఈ సర్వీసుల్లో పనిచేసేవారి జీతభత్యాలకు అనేక రెట్లు అధికంగా సాఫ్ట్‌వేర్ రంగంలో లేదా వ్యాపారాల్లో మునిగితేలేవారు సంపాదిస్తారు. అందుకే ఎంతో అంకిత భావం ఉండేవారు మాత్రమే ఇటువైపు వస్తారు. కానీ అలాంటివారికి యూపీఎస్సీ ధోరణి నిరాశ కలిగించదా నీతిగా, నిజాయితీగా పాలించటం చేతకాని పాలకుల ఏలుబడిలో పనిచేయాల్సి వచ్చినప్పుడు సర్వీసులో కొత్తగా చేరిన యువ అధికారులు ఎంతో నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. అసలు యూపీఎస్సీయే నిర్లక్ష్యం లోనికో, నిర్లిప్తత లోనికో జారుకుంటే ఎవరిని నిందించాలి? పూజా ఖేడ్కర్‌కు సంబంధించి ఇంకా దోష నిర్ధారణ జరగలేదు. ప్రస్తుతం ఆమె కేవలం నిందితురాలు మాత్రమే. పునః శిక్షణకు రావాలన్న సూచనను బేఖాతరు చేయటంతో ఇప్పటికే యూపీఎస్సీ ఆమె ఎంపికను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. మరోపక్క పోలీసులూ, యూపీఎస్సీ నియమించిన కమిటీ ఆమె సమర్పించిన ధ్రువీకరణ పత్రాలపై ఆరా తీస్తున్నారు. ఆమె ముందస్తు బెయిల్ దరఖాస్తును న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పరిణామంతో ఆమె దుబాయ్‌కి పరారీ అయ్యారన్న కథనాలు కూడా మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ ఉదంతంలోనైనా జరిగిందేమిటో వివరిస్తే, ఇది పునరావృతం కాకుండా తీసుకున్న చర్యలేమిటో చెబితే యూపీఎస్సీపై విశ్వసనీయత పెరుగుతుంది. దాని ప్రతిష్ఠ నిలబడుతుంది.

# ఇజ్రాయిల్ దురాగతం!



హమాస్ ముఖ్య రాజకీయ నేత ఇస్మాయిల్ హనియే హత్యతో ఇజ్రాయిల్ మరోసారి బరితెగించింది. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని ఇరాన్ అధినేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలిచ్చినట్లు వచ్చిన నిర్ధారణగాని వార్తలు నిజమే అయితే మధ్య ప్రాచ్యంలో పరిణామాలు మరింత విషమించే అవకాశం ఉంది. ఒకే రోజు, బుధవారం నాడు హమాస్, హిజబుల్లా సంస్థల ప్రముఖ నేతలను ఇజ్రాయిల్ దళాలు హత్య చేశాయి. ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెషికియాన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హనియేను రాజధాని టెహరాన్లో హత్యచేశారు. అంతకు కొద్దిగంటల ముందు లెబనాన్ రాజధాని బీరూట్ నగరంలో హిజబుల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుకుర్ను ఇజ్రాయిల్ హత్యచేసింది. ఈ రెండు సంస్థలూ ఇరాన్కు గట్టి మద్దతుదారులే అన్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్ ఆక్రమణలోని గోలన్ గుట్టల ప్రాంతంపై అంతకుముందు జరిగిన దాడికి కారణమని ఇజ్రాయిల్ ఆరోపించగా తమకేమీ సంబంధం లేదని హిజబుల్లా ప్రకటించింది. గాజాలో హమాస్ నేతలు, కార్యకర్తల అణచివేత పేరుతో సాగిస్తున్న మారణహోమంలో భాగం, శాంతి చర్చలను దెబ్బతీసే కుట్ర కారణంగానే హనియే హత్య అన్నది స్పష్టం. గతేడాది అక్టోబరు ఏడు నుంచి గాజాలో మారణకాండతో పాటు దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇరాన్, అది మద్దతిస్తున్న సంస్థలను రెచ్చగొట్టి పూర్తి స్థాయి మధ్యప్రాచ్య యుద్ధంలోకి లాగాలన్నది ఇజ్రాయిల్ దానికి మద్దతు ఇస్తున్న అమెరికా, ఇతర పశ్చిమ దేశాల ఎత్తుగడ అన్నది తెలిసిందే. దాని వలలో పడకుండా ఇరాన్ ఇన్ని నెలలుగా సంయమనం పాటిస్తున్నది. ప్రతీకారం తీర్చుకోవాలని బుధవారం నాటి జాతీయ భద్రతా మండలి సమావేశంలో ఖమేనీ ఆదేశాలిచ్చినట్లుగా అధికారులు అనధికారికంగా చెప్పినట్లుగా గురువారం నాడు న్యూయార్క్ టైమ్స్ పత్రిక వార్త ఇచ్చింది. మంటను ఎగదోసేందుకు ఇలాంటి వార్తలను ప్రచారం చేయటం తెలిసిందే. ఒకటి మాత్రం స్పష్టం, తమకు ఎదురు లేదని, ఎవరిని కావాలంటే వారిని, ఎక్కడబడితే అక్కడ మట్టుబెట్టే సత్తా తమకుందని ఇజ్రాయిల్ తాజా హత్యల ద్వారా ఆ ప్రాంత, ప్రపంచ దేశాలకు సందేశమిచ్చింది. గత నెల చివరి వారంలో పాలస్తీనా విముక్తికోసం పోరాడుతున్న పద్నాలుగు సంస్థలు, పార్టీలు చైనా మధ్యవర్తిత్వంలో ఉమ్మడిగా పోరాడేందుకు, జాతీయ ప్రభుత్వ ఏర్పాటుకు ఒక ఒప్పందానికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాన్ని అమెరికా, ఇజ్రాయిల్ జీర్ణించుకోలేకపోతున్నాయి. ఆ ఒప్పందంలో హమాస్, పశ్చిమ గట్టు ప్రాంతంలో అధికారంలో ఉన్న ఫతా పార్టీలు కీలకు భాగస్వాములు. ఈ రెండూ కలవకూడదని కోరుకుంటున్న ఇజ్రాయిల్కు అది శరాఘాతం మాదిరి తగిలింది. ఆ ఉక్రోశంతో టెహరాన్లో హమాస్ నేత హత్యకు పాల్పడి ఉండవచ్చు. దానికి ప్రతిగా యుద్ధం గాకపోయినా ఇజ్రాయిల్ మీద పరిమితదాడులు జరిగే అవకాశం లేకపోలేదు. అది ఇరాన్ నేరుగా చేస్తుందా లేక మద్దతు ఇస్తున్న హిజబుల్లా, ఎమెన్లోని హౌతీ సాయుధ సంస్థలతో చేయిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. హనియే హత్యను ఐరాస భద్రతా మండలి బుధవారం నాటి అత్యవసర సమావేశం ఖండించింది. దీని పర్యవసానాలు మధ్య ప్రాచ్యంలో పూర్తి స్థాయి యుద్ధానికి దారితీయకుండా చూడాలని కోరింది. హనియే హత్యను చైనా, రష్యా, అల్జీరియా నిర్ద్వందంగా నిరసించగా అమెరికా, బ్రిటన్,ఫ్రాన్స్ ఈ ప్రాంతంలో పరిస్థితులు దిగజారటానికి కారకులైన వారికి ఇరాన్ మద్దతు ఇవ్వటమే కారణమని ఎదురుదాడికి దిగాయి. తాము ఎంతో సంయమనంతో ఉన్నామని అయితే నిర్ణయాత్మకంగా హనియే హత్య మీద స్పందించేందుకు తమకు హక్కు ఉందని ఐరాసలో ఇరాన్ రాయబారి స్పష్టం చేశాడు. దీనికి ఇజ్రాయిల్తో పాటు అమెరికా కూడా బాధ్యత వహించాల్సిందే అన్నాడు. హత్యతో తమకేమీ సంబంధం లేదని, ఈ కారణంగా యుద్ధ అవసరం లేదని అమెరికా సన్నాయి నొక్కులు నొక్కింది. ఇరాన్ మీదే చర్యలు తీసుకోవాలంటూ దొంగే దొంగ అన్నట్లుగా ఇజ్రాయిల్ ఎదురుదాడికి దిగింది. అంతర్జాతీయ కోర్టులు తీర్పు చెప్పినా, యావత్ ప్రపంచం ఖండిస్తున్నా ఇజ్రాయిల్ ఖాతరు చేయటం లేదు. అడ్డగోలుగా భద్రతా మండలిలో అమెరికా ఇస్తున్న మద్దతు బయట అందిస్తున్న మిలిటరీ ఇతర సాయమే దాని దురాగతాలకు కారణం. ప్రపంచ శాంతి శక్తులు ఇప్పటి వరకు స్పందించింది ఒక ఎత్తు కాగా, మరింతగా రంగంలోకి దిగితేనే వాటికి అడ్డుకట్టపడుతుంది.

# స్తంభించిన మైక్రోసాఫ్ట్ - గ్లోబల్ పొరపాటు




జులై 19న ప్రపంచ వ్యాప్తంగా ఐ.టి సర్వీసులు హఠాత్తుగా ఆగిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా 85 లక్షల మైక్రోసాఫ్ట్ కంప్యూటర్లు పనిచేయడం మానేశాయి. విమానాలు, బ్యాంకులు, రైళ్లు, ప్రభుత్వ వ్యవహారాలు ఎక్కడివక్కడ ఆగిపోయాయి. గ్రౌండ్ స్ట్రైక్ అనే సైబర్ సెక్యూరిటీ ప్రొవైడర్ విడుదల చేసిన తప్పుడు అప్‌డేట్ వల్ల, మైక్రోసాఫ్ట్ విండోలు క్రాష్ అయి 'బ్లూ స్క్రీన్ డెత్' అనే ఒక సాంకేతిక సమస్యలో ఇరుక్కుపోయాయి. అయితే ఇవేవీ శత్రు హ్యాకర్లు చేసిన దాడులు కావు. ఏ సంస్థ అయితే సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలో ఆ సంస్థ సృష్టించిన పరిస్థితే ఇది. 2010లో కూడా ఇలాగే జరిగింది. ఈ గ్రౌండ్ స్ట్రైక్ కంపెనీకి ఇప్పుడు సీఈఓ గా ఉన్న జార్జ్ కర్ట్జ్, అప్పుడు యాంటీ వైరస్ కంపెనీ 'మెకాఫే' సీటీవో గా ఉన్నాడు. మెకాఫే విడుదల చేసిన ఒక అప్‌డేట్ వల్ల మిలియన్ల సంఖ్యలో మైక్రోసాఫ్ట్ విండోలు ప్రపంచ వ్యాప్తంగా క్రాష్ అయ్యాయి. చివరికి మెకాఫే ని అమ్మేయాల్సి వచ్చింది. అప్పుడు జార్జ్ కర్ట్జ్ రాజీనామా చేసి, ప్రారంభించిన మరో సైబర్ సెక్యూరిటీ కంపెనీనే ఈ క్రౌడ్ స్ట్రైక్. 2010 వైఫల్యాల నుండి ఈ కర్ట్జ్ గాని, మైక్రోసాఫ్ట్ కానీ, నియంత్రణ సంస్థలు గాని ఏమీ నేర్చుకున్నట్టు లేదు. తప్పులు చేసుకుంటూ పోయి నేటి సంక్షోభానికి కారణమయ్యారు. క్లౌడ్ స్ట్రైక్‌కు రాజకీయ వర్గాల్లో, ఇంటెలిజెన్స్ వ్యవస్థలలో శక్తివంతులైన స్నేహితులు ఉన్నారు. రష్యా తమ ఈ మెయిళ్లను హ్యాక్ చేసి, అమెరికన్ ఎన్నికలలో జోక్యం చేసుకున్నదని 2016లో అమెరికా ఎన్నికల్లో పోటీ చేసిన హిల్లరీ క్లింటన్ ఆరోపించగా అందుకు తమ దగ్గర రుజువులు ఉన్నాయని 'క్లౌడ్ స్ట్రైక్' ప్రకటించింది. కానీ ఈ ఆరోపణలు పూర్తిగా తప్పని తేలింది. అంతేకాక హిల్లరీ క్లింటన్ ఎన్నిక ప్రచార ధోరణులు, లిబియా ఆక్రమణలో ఆమె పాత్ర, వికీలీక్స్ ద్వారా బయటకు వచ్చి అపఖ్యాతి పాలైంది. క్లౌడ్ స్ట్రైక్ సీఈవో చైనా మీద కూడా హ్యాకింగ్ ఆరోపణలు చేశాడు. ఇజ్రాయిలీ సైబర్ సెక్యూరిటీ సంస్థలతో క్లౌడ్ స్ట్రైక్‌కు బలమైన సంబంధాలే ఉన్నాయని గమనించాలి. క్లౌడ్ స్ట్రైక్ నిర్లక్ష్యాన్ని, తప్పులను నియంత్రణ అధికారులు సహించి, రక్షించడానికి ఇటువంటి రాజకీయ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలతో వున్న సంబంధాలే కారణం కావొచ్చు. ఇంతటి విపత్తు జరిగినా, ఒప్పందం ప్రకారం, తీసుకున్న ఫీజులను వెనక్కి చెల్లిస్తే చాలు. 'జులై 19 సంఘటన వల్ల చేయాల్సి వచ్చే అదనపు పనికి" ఉద్యోగులకు పది డాలర్ల ఉబర్ ఆహారపు గిఫ్ట్ కార్డులను ప్రకటించేంత తేలికగా దీన్ని తీసుకున్నారు. తన సాఫ్ట్‌వేర్‌తో పునరావృతమవుతున్న ఈ సంఘటనలకు మైక్రోసాఫ్ట్ కూడా బాధ్యత నుంచి తప్పించుకోలేదు. ఈ క్రౌడ్ స్ట్రైక్ అప్‌డేట్ అనేది లైనెక్స్ సర్వర్లను దెబ్బ తీయలేకపోయింది. వ్యక్తిగత కంప్యూటర్లపై గుత్తాధిపత్యం కలిగిన ఖరీదైన మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ కంటే, ఉచితంగా లభించే లైనెక్స్ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ సుస్థిరంగా, సురక్షితంగా ఉందని రుజువైంది. మైక్రోసాఫ్ట్‌లా కాకుండా, లైనెక్స్ ఎప్పటికప్పుడు బహిరంగంగా పరీక్షింపబడే ఓపెన్ సోర్స్‌గా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. సాఫ్ట్‌వేర్ క్లౌడ్ సర్వీసుల కోసం మనం అమెరికా గుత్తాధిపత్య కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ లపై దాదాపు పూర్తిగా ఆధారపడుతున్నాం. ఒకే ఒక తప్పుడు అప్‌డేట్ మొత్తం ప్రపంచాన్నే కుదిపివేసిన పరిస్థితుల్లో ఉన్నాం. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, టెలి కమ్యూనికేషన్లు, ఆరోగ్యం, విద్యుత్ సరఫరా, విమానాలు, రైళ్లు లాంటి కీలక రంగాలన్నీ కూడా ఈ కంపెనీలపై ఆధారపడి ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉన్న ఈ కంపెనీలు, దేశ సార్వభౌమత్వానికి కూడా ముప్పుగా మారగలవు. అమెరికా నిఘా వ్యవస్థలైన అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ, సిఐఏ సాంకేతిక ఉత్పత్తులలోకి ఎంత విస్తృతంగా చొచ్చుకొని పోయి ఉన్నాయనేది వికీలీక్స్ 2013 లోనే బట్టబయలు చేసింది. బుల్‌రన్ అనే కోడ్ పేరుతో, ఎన్ఎస్ఏ ఒక ప్రోగ్రాం నడిపింది. సాంకేతిక ఉత్పత్తుల, భద్రతా వ్యవస్థలను ఛేదించడం దీని లక్ష్యం. దీనికోసం ఈ కంపెనీలతో కలసే, 'బ్యాక్ డోర్' అనే పేరుతో ఒక నిఘాను, దాదాపు ప్రతి సాంకేతిక ఉత్పత్తిలో చొప్పిస్తారు. కమ్యూనికేషన్ పరికరాలు, ఎంక్రిప్షన్ సాఫ్ట్‌వేర్‌లు, మైక్రోసాఫ్ట్, యాపిల్, ఆండ్రాయిడ్ లాంటి ఆపరేటింగ్ వ్యవస్థలు, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ లాంటి బహుళ ప్రాచుర్యంలో ఉన్న సేవలు అన్నింటిలోనూ ఈ 'బ్యాక్ డోర్' ప్రవేశ పెట్టబడి ఉంటుంది. అమెరికా నిఘా వ్యవస్థల కోసం ఈ బ్యాక్ డోర్ పని చేస్తూ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సిఐఏ చేస్తున్న హ్యాకింగ్ విస్తృతిని వికీలీక్స్ 2017లో 'వాల్ట్ 7' పత్రంలో వెల్లడి చేసింది. వేల సంఖ్యలో ఉన్న సిఐఏ హ్యాకింగ్ వ్యవస్థలు, ట్రోజన్లు, వైరస్ లతో ఐఫోన్, ఆండ్రాయిడ్ లాంటి స్మార్ట్ ఫోన్లను, ఐపాడ్లను, స్మార్ట్ టీవీలను తమ నియంత్రణలోకి తీసుకొంటున్నాయి. మనం మాట్లాడేవన్నీ రహస్యంగా వినే ఆయుధాలుగా మారుతున్నాయి. కొత్తగా వస్తున్న కార్లు, ట్రక్కులలో ఉండే నియంత్రణా వ్యవస్థలలో కూడా వీటిని చొప్పించవచ్చు. సిఐఏ ఇంకొన్ని కొత్త పద్ధతులను కూడా అభివద్ధి చేసింది. స్మార్ట్ ఫోన్లను హ్యాక్ చేసి వాట్సాప్, సిగల్, టెలిగ్రామ్ లలో ఉన్నట్టు చెప్పబడుతున్న భద్రతా వ్యవస్థలను కూడా అధిగమించే కొత్త పద్ధతులు ఇవి. విండో ఆపరేటింగ్ సిస్టమ్‌ల మీద, ఇంటర్నెట్ రౌటర్ల పైన కూడా దాడి జరుగుతోంది. ఈరోజు రష్యాపై అమెరికా విధించినట్టుగా చటుక్కున ఆర్థిక ఆంక్షలు, విధించడమే కాదు. డిజిటల్ వ్యవస్థలను కూడా స్తంభింపజేస్తోంది. తద్వారా దేశాలను లొంగదీసుకుంటున్నది. టెక్నాలజీకున్న కీలక ప్రాధాన్యత రీత్యా దేశాల స్వతంత్రత నిలబడాలంటే దేశీయంగా, స్థానికంగా టెక్నాలజీ వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవడం ఒకటే మార్గం.

# సీఎం రేవంత్ రెడ్డి పై బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సంచలన వ్యాఖ్యలు



సీఎం రేవంత్ రెడ్డి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. తాజాగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఏమీ చేయలేదని ప్రతి పక్షం లో కూర్చో పెట్టారు. రేవంత్ సర్కార్ ఏమీ చేస్తామో చెప్పకుండా గత ప్రభుత్వం నీ విమర్శించడం పనిగా పెట్టుకుంది. విధ్వంసం, అప్పుల పాలు అయిన తెలంగాణ లో 31 వేల కోట్ల రుణమాఫీ ఎలా జరుగుతుంది.. లక్ష 50 వేల కోట్ల తో మూసి ప్రక్షాళన ఎలా అవుతుంది. అక్బరుద్దీన్ ఒవైసీ కి 300 కోట్లు ఎలా ఇస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదో చెప్పమని అడిగితే చెప్పరు. అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడితే సినిమా చూసినట్టు చూస్తారు. బీజేపీ కి టైమ్ ఇవ్వమంటే ఇవ్వరు. అసెంబ్లీ లో బూతు పురాణం మాట్లాడుతున్నారు. అప్పుడే అప్పులు అంటాడు, అప్పుడే శంకుస్థాపనలు అంటాడు రేవంత్ రెడ్డి.రిటైర్డ్ అధికారులతో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు. మంత్రుల పేషీలో 20 మంది ఉన్నారు.. తమ వాళ్ళను పెట్టుకుంటున్నారు.ప్రజాధనం వృధా అవుతుంది. ఒక్కో ఐఏఎస్ కు 8 డిపార్ట్ మెంట్ లు ఇస్తున్నారు. ఐఏఎస్ లు బదిలీ అయితే అయన తో పని చేసిన వారిని తీసుకొని పోతున్నారు. ఆంధ్ర కేడర్ కు చెందిన అధికారులను అడ్వైజర్ లుగా పెట్టుకున్నాడు సిఎం అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.వాటి కోసం 2,300 ప్రత్యేక కౌంటర్లు



బియ్యం, కందిపప్పు పంపిణీ కోసం 2,300 ప్రత్యేక కౌంటర్లు చేసినట్లు ప్రకటించారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరాఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరాఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని ప్రకటించారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరాఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని అందరూ గుర్తించాలని కోరారు. గత వైకాపా ప్రభుత్వంలో సివిల్ సప్లైస్ అద్వానంగా తయారయిందని ఫైర్ అయ్యారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరాఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే రేషన్ దారి మల్లితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా 2,300 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశాం. ప్రజల కోసం అతి తక్కువ ధరలకు , బియ్యం మరియు కందిపప్పు ఈ సెంటర్ల లో అందుబాటు లో ఉంటాయని తెలిపారు.

# వైసీపీ నేత తల్లి చనిపోతే దినం చేయడానికి కూడా అనుమతి ఇవ్వలేదు



వైసీపీ నేతలపై కూటమి ప్రభుత్వంలో దాడులు ఎక్కువయ్యాయని.. వైసీపీ జెండా మోసిన వారిని టార్గెట్ చేశారని వైసీపీ నేత పేర్ని నాని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో జైళ్లను నింపే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. చంద్రబాబు సమావేశాల్లో అమరావతి, అభివృద్ధి, సంపద సృష్టి అని కబుర్లు చెబుతున్నారని.. కానీ తెరవెనుక జరిగేదంతా మట్టి, ఇసుక దోపిడీ, లే అవుట్ల పేరుతో దోపిడీనే అని ధ్వజమెత్తారు పేర్ని నాని. 2023 ఫిబ్రవరిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు దాడికి దిగారు.. టీడీపీ కార్యకర్తలపై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తిరగబడితే ఇప్పుడు తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు పేర్ని నాని. గన్నవరం వైఎస్సార్‌సీపీలో యాక్టివ్‌గా ఉన్నవారిని అరెస్టు చేస్తున్నారు. పోలీసులను అడ్డగోలుగా దిగజార్చి వాడుకుంటున్నారు. బెయిల్ రాకుండా చేయడానికి సెక్షన్లు మార్చి జైళ్లలో ఉంచుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడి తల్లి చనిపోతే దినం చేయడానికి కూడా అనుమతి ఇవ్వలేదన్నారు. నూజివీడు సబ్ జైల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను పేర్నినానితోపాటు, మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం పరామర్శించారు.

## దానం టీషర్ట్, పౌడర్ వేసుకుని వెళ్లి చేసే వేశాలు మాకు తెలుసు



ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. దానం నాగేందర్ నేను హైదరాబాద్‌లోనే ఉన్నా. నువ్వు మొగోడివైతే రా చూసుకుందాం. ఎక్కడో స్పాట్ చెప్పు రావడానికి నేను రెడీ.. అంటూ సవాల్ విసిరారు. దానం నాగేందర్ మాటలు దారుణంగా ఉన్నాయని, సభలో రూల్స్‌కి వ్యతిరేకంగా ఆయన స్థానం నుంచి కాకుండా వేరే సీటు నుంచి మాట్లాడారని పాడి కౌశిక్ తెలిపారు. దానం నాగేందర్ నువ్వు తాజ్ క్రిష్ణ హోటల్‌కు టీషర్ట్, పౌడర్ వేసుకుని వెళ్లి చేసే వేశాలు మాకు తెలుసని కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దానం నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని.. ఎవరూ భయపడటం లేదన్నారు. కేసిఆర్ పెట్టిన బిక్షపై నువ్వు ఎమ్మెల్యే అయ్యావు.. దమ్ముంటే నువ్వు రాజీనామా చేసి మళ్ళీ గెలువాలని సవాల్ విసిరారు పాడి కౌశిక్. గతంలో ఇలాగే మాట్లాడితే ఉప్పల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎల్బీనగర్‌లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు ఉరికించి కొట్టిన సంగతి మరచిపోవద్దన్నారు.

## శిలాఫలకం పై బీజేపీ ఎమ్మెల్సీ పేరు మాయం..

# ఎమ్మెల్యే పై డీకే అరుణ సీరియస్



సాధారణంగా ఒక ప్రభుత్వ కార్యక్రమం ఏదైనా జరుగుతుందంటే ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రోటోకాల్ ఆధారంగా శిలాఫలకాన్ని తయారు చేస్తుంటారు. ఆ శిలా ఫలకాల్లో కొంత మంది పేర్లు మిస్ అవుతుంటాయి. కొంత మంది కావాలని మిస్ చేస్తే.. మరికొందరూ మాత్రం చిన్న చిన్న పొరపాట్ల కారణంగా శిలాఫలకం పై పేర్లు మిస్ అవుతుంటాయి. తాజాగా నారాయణపేట జిల్లాలో ఇలాంటి ఘటననే చోటు చేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ లో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. నర్వ ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యక్రమంలో శనివారం ఈ రగడ జరిగింది. శిలా ఫలకం లో బీజేపీ ఎమ్మెల్యే ఏవీఎన్ రెడ్డి పేరు లేకపోవడంతో స్థానిక ఎంపీ డీ.కే.అరుణ సీరియస్ అయ్యారు. ఈ విషయం ఎమ్మెల్యే శ్రీహరిని ఎంపీ డీ.కే.అరుణ నిలదీశారు. దీంతో పరస్పరం బీజేపీ, కాంగ్రెస్ వర్గీయుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# జనగణన ఎందుకు లేదు



2021లో జరగాల్సిన దశాబ్ది జనాభా లెక్కల కార్యక్రమం ఇంతవరకూ జరగలేదు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో జనాభా లెక్కల సేకరణకు అవసరమైన సమగ్ర కేటాయింపులేమీ లేవు. జిల్లా, తాలూకా, సమితి, గ్రామం వంటి పాలనా హద్దులను యథాతథంగా వుంచడం జనాభా లెక్కలకు అవసరం. కానీ 2024 జూన్ నాటికి వున్న పాలనా సరిహద్దులను మార్చడానికి వీలు లేకుండా స్తంభింపజేసే ఉత్తర్వులను పొడగించుతూ కేంద్రం ఎలాంటి పొడగింపూ ప్రకటించలేదు. కనుక 2020లో ప్రారంభమై వుండాల్సిన 2021 జనాభా లెక్కలు నిరవధికంగా జాప్యం అవుతున్నాయి. కోవిడ్ ముగిసిన తర్వాతనే జనాభా లెక్కల కార్యక్రమం నిర్వహించడం సాధ్యమని ఆ తరుణంలో ప్రభుత్వం చెప్పింది. కాని ఆ తర్వాత మూడేళ్లు గడిచినా 2024లో కూడా జనాభా లెక్కలు సేకరించే సూచనలేవీ కనిపించడం లేదు. కోవిడ్ తర్వాత జనాభా లెక్కల సేకరణ జరగని నాలుగే దేశాల్లో భారత దేశం కూడా చేరుతున్నది.

### బ్రిటిష్ కాలం నుంచి దిక్సూచిగా

బ్రిటిష్ పాలనా కాలం నుంచి కూడా ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కల సేకరణ క్రమం తప్పకుండా జరుగుతూ వస్తున్నది. 1941లో రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో కూడా అరకొరగానైనా జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఎందుకంటే ఈ లెక్కల వల్ల కేవలం జనాభా ఎంత వున్నారనే విషయం మాత్రమే గాక గృహాలవారీ సమగ్ర సమాచార డేటా చేతికి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోనైతే సాగుదార్లు, వ్యవసాయ కార్మికుల వివరాలు తెలుస్తాయి. గ్రామీణ పట్టణ జనాభా ఎలా వుంది? భాష మాట్లాడే జనాభా ఎంతమంది వున్నారు? షెడ్యూలు కులాలు తెగల జనాభా ఎంత వుంది? వంటి అంశాల గురించిన ఒక చిత్రం ఆవిష్కరించబడుతుంది. ఈ సమాచార సంపద ఆధారంగానే అన్ని స్థాయిల్లోని విధాన నిర్ణేతలు, పరిపాలకులు తమ విధానాలను రూపొందించుకోవడం వాటిని వివిధ తరగతులవారికి అనువర్తింపచేయడం జరుగుతుంది. ఉదాహరణకు జాతీయ ఆహార భద్రతా చట్టం గ్రామీణ జనాభాలో 75 శాతానికి పట్టణ జనాభాలో 50 మందికి ఈ చట్టాన్ని వర్తింపచేయాలని చెబుతున్నది. అంతేకాకుండా జనాభా లెక్కల అంచనాల ఆధారంగా ప్రకటించిన వివరాలను బట్టి కేటాయింపులు చేయాలని చెబుతున్నది. 2021 లెక్కలను తీసుకుని ఈ చట్టం కింద 81.5 కోట్ల మందికి వర్తింపజేశారు. 2024 మార్చి నాటికి సంబంధించి వేసిన ముందస్తు అంచనా ప్రకారమైతే 93 కోట్ల మందికి దీన్ని అమలు చేయాల్సి వుంటుంది. అలా జరక్కపోవడమంటే 11 కోట్ల మంది అర్హులైన వారిని సబ్సిడీ లేదా ఉచిత ధాన్యాలు అందకుండా దూరం చేస్తున్నారని అర్థం.

### జరగకపోతే నష్టాలెన్నో!

పార్లమెంటులో, శాసనసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ కల్పించే రాజ్యాంగ సవరణ జనాభా లెక్కల తర్వాతే ఆ పని జరగాలని నిర్దేశించింది. నియోజక వర్గాల పునర్విభజన ఆ తర్వాతే జరుగుతుంది. ఇప్పుడు జనాభా లెక్కలు తీయకపోవడమంటే మహిళల రిజర్వేషన్‌ను దూరానికి నెట్టివేసినట్టే. కనీసం 2029లోనైతే ఈ పని జరగకపోవచ్చు. జనగణన లేకపోవడం వల్ల కలిగే మరో ప్రభావం ఏమంటే పట్టణీకరణ జరిగిన అనేక గ్రామాలు చట్టబద్ధంగా పట్టణ హోదా పొందలేకపోతాయి. దాంతోపాటు వాటికి వచ్చే పురపాలనా వ్యవస్థల సదుపాయాలు అందబోవు. జనాభా లెక్కలు తీయకపోవడం వల్ల కలిగే మరో హానికర పర్యవసానం ఏమంటే పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల హద్దుల పునర్విభజన జరగడానికి వుండదు. ప్రజాస్వామ్యంలో నియోజకవర్గాల హద్దుల నిర్ణయం ఎలా వుండాలంటే ప్రతి వ్యక్తి ఓటుకూ సమ తూకం వుండాలి.

### ఎందుకీ ఉపేక్ష

మరి అలాంటప్పుడు ప్రభుత్వం జనాభా లెక్కల కోసం ఉత్తర్వు ఇవ్వాలనే ఉత్సుకత ఎందుకు ప్రదర్శించడం లేదు? గత కొన్నేళ్లలో శాస్త్రీయ ప్రాతిపదికన నిర్వహించిన సంఖ్యాపరమైన సర్వేల పట్ల ఒక సాధారణ తృణీకార భావన వుండటం ఒక కారణమై వుండొచ్చు. అనేక సర్వేలను తొక్కిపెట్టడం, సర్వేల తప్పుగా మార్చడంకోసం గణాంక కొలబద్దలను మార్చడం జరిగింది. రాజకీయాలలోనూ విధానాల రూపకల్పనలోనూ అసంబద్ధతను ప్రోత్సహించేందుకు బిజెపి, ఆరెస్సెస్‌లు ప్రయోగిస్తున్న పాచిక ఇది. దీనికి ప్రేరణ హిందూత్వ భావజాలమే. ఉదాహరణకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ 2041 జనాభా లెక్కల నాటికి ముస్లిముల తాకిడితో హిందువులు అయిపు లేకుండా పోతారని పదేపదే చెబుతున్నారు. అలాంటి అహేతుక వాదనలతోనే అస్సాంలో ముస్లిం వ్యతిరేక చట్టాలు తేవడం, చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

### సన్నాహాలకు శ్రీకారం

కనుక బిజెపి హిందూత్వ శక్తుల అశాస్త్రీయ దృక్పథానికి జనాభా లెక్కలు సమిధలవుతున్నాయి. అందువల్ల విధానాల నిర్ణయం శాస్త్రీయ సమాచారం ఆధారంగా జరగాలన్నా, సమాజంలోని పీడిత వర్గాలన్నిటికీ న్యాయం లభించేలా భరోసా కల్పించాలన్నా ఇప్పటికే ఎంతో ఆలస్యమైన 2021 జనాభా లెక్కలు పై ఏడాదిలోనే జరగాలని గట్టిగా కోరాలి. అందుకోసం సన్నాహక కృషి ఈ ఏడాదే ప్రారంభం కావాలి. అన్ని ప్రజాస్వామిక తరగతులు, ప్రతిపక్షాలు ముక్త కంఠంతో అదే కోరాలి.

# యువతను చిత్తు చేస్తున్న 'మత్తు'



యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ (యుఎన్ఒడిసి)- 2021 నివేదిక ప్రకారం 2019లో 27.5 కోట్ల మంది మాదకద్రవ్యాలను ఉపయోగించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం మరింత వేగంగా పెరుగుతున్నది. గంజాయి అత్యంత విస్తృతంగా వినియోగించే డ్రగ్ అని నేషనల్ క్రైమ్ బ్యూరో (ఎన్‌సిబి) సర్వేలు చెబుతున్నాయి. ఎన్నికల ముందు విశాఖపట్నం పోర్టులో సుమారు రూ.50 వేల కోట్ల విలువ చేసే 25 వేల కిలోల డ్రగ్స్ కంటైనర్ పట్టుబడింది. ఈ మాదకద్రవ్యాల కంటైనర్ వెనుక వున్నది మీరంటే మీరని అధికార ప్రతిపక్షాలు నాడు ఒకరి మీద ఒకరు విరుచుకు పడ్డాయి. ఈ కంటైనర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలైన పురంధేశ్వరి బంధువులకు సంబంధించిన కంపెనీ నుండి ఆర్డర్ చేయబడిందని ఆరోపణలు వచ్చాయి. ఇంత జరిగిన తరువాత ఎన్నికల అనంతరం దీని గురించి ఎవరూ ప్రస్తావించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి అక్రమ రవాణా విచ్చలవిడిగా పెరుగుతుందని సర్వేలే చెబుతున్నాయి. ఎన్‌సిబి నివేదిక ప్రకారం ఒక సంవత్సరంలో పట్టుబడ్డ మొత్తం గంజాయి 7,49,761 కేజీలు కాగా ఆంధ్రప్రదేశ్‌లో పట్టుబడ్డది 2,00,888 కేజీలు. అంటే మొత్తం గంజాయిలో 26 శాతం ఆంధ్రప్రదేశ్ లోనే పట్టుబడింది. అంటే దానర్థం ఎక్కువ గంజాయి అక్రమ రవాణా మన రాష్ట్రంలో జరుగుతుందనేది వాస్తవం. ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో ఎక్కువగా గంజాయి సాగు జరుగుతుంది. ఎందుకంటే అక్కడ ఉన్న అటవీ ప్రాంతం ఈ సాగుకు భౌగోళికంగా సహకరస్తుంది. స్థానిక ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ అండదండలు లేకుండా గంజాయి సాగు చెయ్యడం, అక్రమ రవాణా సాధ్యం కాదు. గంజాయి సాగుతోబాటుగా వినియోగించే వారి సంఖ్య (ముఖ్యంగా 16 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్కుల సంఖ్య) పెరుగుతున్నది. చాలా చోట్ల స్కూల్ పిల్లల చేతుల్లోకి కూడా గంజాయి వచ్చి చేరుతున్నదంటే ఈ మహమ్మారి ఎంతలా విస్తరించిందో అర్థం అవుతుంది. ఈ మాదకద్రవ్యాల పంపిణీలో సోషల్ మీడియా నేడు కీలక పాత్ర పోషిస్తున్నది. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ వినియేగించేవారు కేవలం సరుకు కొనేవారిగానే కాక దాన్ని విస్తరించేవారిగా కూడా ఉంటారు. నూతన ఆర్థిక ఆవిష్కరణలు, మొబైల్ చెల్లింపులు, డిజిటల్ కరెన్సీ వంటి సాంకేతిక పరిజ్ఞానం ఈ విస్తరణకు తోడైంది. మారు మూల ప్రాంతాలకు కూడా జొమోటాలో ఫుడ్ మాదిరిగా గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాలను మన చేతుల్లోకి తెచ్చి చేరుస్తున్నది. సాధారణంగా ఏ వ్యాపారస్తుడైనా ఒక సరుకును అమ్మాలనుకుంటున్నప్పుడు మొట్టమొదట ఆ సరుకుని అందరికీ అలవాటు చేస్తాడు. ఈస్టిండియా కంపెనీ వాడు టీ అమ్మడం కోసం మొదట భారత దేశ ప్రజలకు టీ అలవాటు చేశాడు. అంబానీ జియో అలవాటు చేశాడు. మిగిలిన నెట్‌వర్క్‌లు అన్నీ కుదేలైపోయి నేడు దేశంలో ఎక్కువ మంది దాన్నే వాడుతున్నారు. అలాగే డ్రగ్ యజమానులు ప్రభుత్వ అండదండలతో డ్రగ్స్‌ని విచ్చలవిడిగా విస్తరింపజేస్తున్నారు. చివరికి అది ఒక వ్యసనంగా మారుతున్నది. కార్పోరేట్ విద్య, పెరుగుతున్న నిరుద్యోగం, ప్రతి అనుభూతిని ఆస్వాదించాలనే కుతూహలం విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిసవడానికి దోహదపడుతున్నాయి. కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు విరామం లేకుండా అనేక రకాల కోచింగ్‌ల పేరుతో చదివించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యి దాని నుండి బయట పడటానికి గంజాయి తీసుకోవడం, సిగిరెట్లు ఎక్కువగా తాగడం చేస్తున్నారు. ఇలా ప్రతి రోజూ చెయ్యడంతో అది వ్యసనంగా మారుతున్నది. ఇంజనీరింగ్ విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు పబ్ కల్చర్‌కు అలవాటు పడుతూ గంజాయి తీసుకుంటున్నారు. లక్షలు ఖర్చు పెట్టి చదివిన తరువాత ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగిపోవడంతో ఒకవైపు తల్లిదండ్రుల నుండి మరోవైపు సమాజం నుండి ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక డ్రగ్స్‌కు అలవాటు పడ్డవారు దీనిని రెండు రకాలుగా వినియోగిస్తున్నారు. ఒకటి-తను వినియోగించుకోవడానికి. రెండు-డబ్బులు సంపాదించడానికి. ఎక్కువ మంది నిరుద్యోగులు ఈ మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భాగస్వామ్యం అవుతూ పెడదారి పడుతున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను వ్యవస్థీకృతం చెయ్యడం వలన హింస పెరుగుతున్నది. రాష్ట్రంలో జరిగిన అధిక నేరాలు, హత్యలు డ్రగ్స్ మత్తులో ఉన్నప్పుడు చేసినవే. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు సరైన సమయంలో డబ్బులు లేకపోవడంతో దొంగతనాలకు, హత్యలకు పాల్పడుతున్న ఘటనలున్నాయి. దీన్ని అరికట్టాల్సిన ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే మద్యం లేకుండా చేస్తామని చెప్పి నేడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నది. దాన్ని రాజకీయ, ఆర్థిక అవసరాలకు ఉపయోగించుకుంటున్నది. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పెంచిపోషిస్తుంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అనేది రాజకీయ, ఆర్థిక, సామాజిక, భద్రత ఇలా అన్నింటితో ముడిపడి ఉంటుంది. కాబట్టి దీన్ని అరికట్టాలంటే మాదకద్రవ్యాలకు సంబంధించిన సాగు, ఉత్పత్తి, తయారీ, రవాణా, పంపిణీ, అమ్మకం ఇలా అన్ని దశలను పరిష్కరించాలి. పోర్టులు, రైల్వేలు, ఎయిర్‌లైన్స్ వంటి రవాణా వ్యవస్థలన్నీ ప్రైవేటీకరణ చేయడం వలన ఇది మరింత కష్టం అవుతుంది. దీనికి ఉన్న ఏకైక మార్గం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం. లేకుంటే రాష్ట్రంలో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువకుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుంది.

# 'మినిమమ్' బ్యాలెన్స్..!




కనీస నిల్వలు పాటించని సేవింగ్స్ అకౌంట్ ఖాతాదారుల నుండి బ్యాంక్‌లు జరిమానా పేరుతో భారీగా సొమ్ము వసూలు చేయడం దారుణం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మినహా పదకొండు ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాల్లో కనీస నిల్వను నిర్వహించడంలో విఫలమైనందుకు ఖాతాదారుల నుండి రూ.2,331 కోట్లు వసూలు చేశాయని కేంద్ర ఆర్థిక శాఖ పార్లమెంటుకు నివేదించింది. అంతకు ముందు ఏడాది అంటే 2022-23లో రూ. 1,855 కోట్లు పిండుకోగా ఇప్పుడు 25.63 శాతం అదనంగా ఈ బ్యాంకులు గుంజుకున్నాయన్నమాట. గత మూడేళ్లలో కనీస నిల్వను నిర్వహించనందుకు ఖాతాదారుల నుండి రూ.5,614 కోట్లు వసూలు చేశాయి. ఈ విధంగా ఖాతాదారుల నుండి జరిమానా పేరిట డబ్బు అప్పనంగా కొట్టేయడం బ్యాంకులకు తగని పని. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలను ఉదారంగా మాఫీ చేస్తున్న బ్యాంకులు సామాన్యుల నుండి ఇలా గోళ్లూడగొట్టి వసూలు చేయడం అమానుషం. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ మాత్రం 2019-20 నుంచి కనీస బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయని ఖాతాదారులపై జరిమానా విధించడాన్ని నిలిపివేయడం కొంత ఊరట కలిగించే విషయం. ప్రభుత్వ రంగ బ్యాంకుల సంగతిలా వుంటే రకరకాల రూపాల్లో జనం సొమ్ము కొల్లగొట్టే ప్రయివేటు బ్యాంకులు తమ ఖాతాల్లో కనీస నిల్వలు ఉంచడంలో విఫలమైతే ఖాతాదారుల నుంచి భారీ మొత్తాలను వసూలు చేస్తున్నాయి. ఆ విధంగా బ్యాంకులు సేవింగ్స్ ఖాతాదారుల నుండి ఈ రూపంలో సొమ్ము లూటీ చేయడం అమానుషం. బ్యాంకుల్లో సేవింగ్స్ ఖాతా తెరిచేది పేదలు, సామాన్య మధ్యతరగతి వారేనని వేరుగా చెప్పనక్కరలేదు. అంతే కాదు! వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు, రాయితీలు పొందడానికీ బ్యాంకు ఖాతా తప్పనిసరి అంటూ జనం చేత వాటిని తెరిపించేది ప్రభుత్వ అధికారులు లేదా వాటి ప్రమోటర్లే కదా! నరేంద్ర మోడీ తొలిసారి ప్రధాని అయిన సందర్భంలో విదేశాల్లోని నల్లధనాన్ని ప్రజల ఖాతాలో వేస్తామని సాగించిన భారీ ప్రచారాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఈ పాపంలో పాలకుల పాత్ర ఎంతుందో విదితమవుతుంది. ఆనాటి జన్‌ధన్ ఖాతాల హడావుడి కూడా ఎవరూ మర్చిపోలేరు. ఒకవైపున సర్కారువారే ఖాతాలు తెరిపించి వాటికి అనుసంధానంగా ఇన్సూరెన్స్ కూడా జత చేసి ఆ ప్రీమియంను ఖాతాదారుల నుండి వసూలు చేసిన విషయం చాలా మందికి అసలు తెలియనే తెలియదు. ఈ రూపంలో ఏటా ప్రీమియం కత్తిరింపు జరిగి కనీస నిల్వ తరిగిపోయిన ఖాతాదారులు కోకొల్లలు. ఇది కూడా బ్యాంకులు చేస్తున్న మరోవిధమైన లూటీయే కదా! పొదుపు ఖాతా నిర్వహణకు ఆ యా బ్యాంకులకు ఓవర్‌హెడ్స్ రూపంలో కొంత ఖర్చుయ్యేమాట నిజమేకానీ వారు జరిమానా పేరిట గుంజుతున్నంత మొత్తమైతే అవ్వదన్నది నిర్వివాదాంశం. అన్నిటి ధరలు విపరీతంగా పెరిగిపోతుండగా మరోవైపున ప్రజల ఆదాయాలు తరిగిపోతున్నాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ధరలు, నిరుద్యోగం అన్న రెండు ప్రధానాంశాలే ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ప్రభావితం చేశాయని పలు సర్వేలు నిగ్గు తేల్చాయి. ఇటువంటి నేపథ్యంలో ప్రజలు బ్యాంకుల్లో పొదుపు చేయడం అనేది ఓ మిలియన్ డాలర్ల ప్రశ్న లాంటిది. ఏడాదికేడాది ప్రజల పొదుపు తరిగిపోతున్నదని కేంద్ర గణాంకాల సంస్థ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల్లో ప్రజల్లో పొదుపు పట్ల అవగాహన కలిగించి, ఆసక్తి పెంచడం బ్యాంకులు, అంతకు మించి ప్రభుత్వమూ చేపట్టవలసి వుంది. ఆ పని మానేసి కనీస ఖాతా నిల్వ లేదనో ఇంకో పేరుతోనో ప్రజలపై భారాలు వేస్తూ పోతే అసలు బ్యాంకు గడపనెక్కడానికే జనం భయపడే స్థితి దాపురించే ప్రమాదముంది. 2008లో ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం భారతదేశాన్ని అంతలా దెబ్బ తీయకపోవడానికి మన బ్యాంకింగ్ రంగమూ, ద్రవ్య నిర్వహణా వ్యవస్థల పటిష్టత ఒక ముఖ్య కారణమని విశ్లేషకులు నిర్ధారించారు. మన బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా పటిష్టపరుచుకోవాలి. ఇంకా ఎక్కువ మందిని వాటి పరిధిలోకి తేవడం ఎంతో అవసరం. ప్రజల్లో పొదుపు పట్ల ఆసక్తి పెంచేందుకు తగు ప్రోత్సాహకాలివ్వాలి తప్ప బ్యాంకులు రకరకాల పేర్లతో జరిమానాలు విధించడం ఇప్పటికైనా మానుకోవాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com